


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 01-03-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 147 పేజీలు : 8 వెల : 1 రూపాయి




# వీరోచిత సైనికులకు కృతజ్ఞతలు

## పాక్ మనల్ని విడదీయాలని చూస్తోంది

## ఒక్కటిగానే మనుగడ సాధిస్తాం

## తీవ్రంగా కఠోరంగా శ్రమించాలి

## ప్రధాని నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ: పాకిస్థాన్ మనల్ని విభజించాలని చూస్తోంది. కానీ భారత్ ఉమ్మడిగానే ఉంటూ పోరాడుతుంది. ఒక్కటిగానే మనుగడ సాగిస్తూ.. విజయం సాధిస్తుంది అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. ఆయన గురువారం భారీ వీడియో కాన్ఫరెన్స్‌లో సుమారు కోటిమంది బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తలతో మాట్లాడారు. మేరి బూత్.. సబ్సే మజ్‌బూత్ పేరిట ప్రధాని నిర్వహిస్తున్న ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రపంచంలోనే అతిపెద్దదని, ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఉన్న దాదాపు 10కోట్ల మంది ప్రజలకు వివిధ వేదికల ద్వారా చేరుతుందని బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. మరోవైపు సరిహద్దుల్లో ఉద్రిక్తతలు, పాక్ చేతిలో భారత పైలట్‌గా బంధీగా ఉన్న సమయంలోనే ఈ వీడియో కాన్ఫరెన్స్‌ను మోదీ



నిర్వహిస్తుండటంతో ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రసంగించిన ప్రధాని మోదీ ఏమన్నారంటే.. అన్ని రంగాల్లో మనం తీవ్రంగా కఠోరంగా శ్రమించాల్సిన

తరువాయి 2లో..

### నేడు ప్రధాని మోదీ విశాఖ రాక

- భారీ భద్రత నడుమ ఏర్పాట్లు పూర్తి
- పోలీసుల మొహరింపు
- పర్యవేక్షిస్తున్న విశాఖ సీపీ మహేష్‌చంద్ర లడ్హా
- తాటిచెట్లపాలెం రైల్వే గ్రౌండ్‌లో'ప్రజా చైతన్య సభ'
- ఘనస్వాగతం పలకనున్న బిజెపి శ్రేణులు

విశాఖ సిటీః నేడు ప్రధాని నరేంద్ర మోదీ స్థానిక రైల్వే గ్రౌండ్స్‌లో ప్రజా చైతన్య సభ పేరిట ఏర్పాటు చేయనున్న బహిరంగ సభకు

తరువాయి 2లో..

# అభినందన్‌ను నేడు విడుదల చేస్తున్నాం

## పాకిస్థాన్ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్



ఇస్లామాబాద్: పాకిస్థాన్ నిర్బంధంలో ఉన్న భారత వైమానిక దళ వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్‌ను తాము శుక్రవారం విడుదల చేస్తామని పాకిస్థాన్ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్ ప్రకటించారు. జమ్ముకశ్మీర్‌లోని పుల్వామాలో జరిగిన ఉగ్రదాడిపై ఆధారాలు సమర్పించాలని తాము చర్యలు తీసుకుంటామని భారత్‌కు చెప్పానని ఆయన గుర్తు చేశారు. భారత్-పాక్

తరువాయి 2లో..

# విశాఖ రైల్వే జోన్ రాష్ట్రానికే పరిమితం కావాలి



విశాఖపట్నం: శ్రీకాకుళం జిల్లాలోని 7 స్టేషన్లను ఖుర్దా డివిజన్‌లో కొనసాగించడంపై టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక రైల్వే జోన్ కావాలని మొదటి నుంచి పోరాటం చేస్తున్నామని, రైల్వే జోన్ ప్రకటించినప్పుడు అది రాష్ట్రానికే పరిమితం కావాలన్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన 7 రైల్వే స్టేషన్లు ఖుర్దా డివిజన్‌లో ఉన్నాయని, ఈ ఏడు కూడా విశాఖ రైల్వే జోన్‌లో కలపాలని డిమాండ్ చేశామన్నారు. దీనిపై స్పష్టత రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

కేకే లైన్ విషయంలో కూడా అసంతృప్తిగా ఉందని రామ్మోహన్ నాయుడు అన్నారు. వాల్టేర్ డివిజన్‌ను కూడా కేంద్రం తొలగిస్తుందని, ఒక జోన్‌లో నాలుగు డివిజన్‌లు ఉండడం సర్వసాధారణమని అన్నారు. మన చరిత్రను అవమానించే విధంగా వాల్టేర్ డివిజన్‌ను తొలగించడాన్ని తాము

తరువాయి 2లో..



# ఉచిత వైద్య శిబిరం ద్వారా పరీక్షలు, మందుల పంపిణీ

## అచ్చియమ్మ పేటలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన శ్రీభరత్



విశాఖపట్నంః ఎమ్.పి.ఎమ్. ట్రస్టు మరియు ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిభిరాన్ని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ ప్రారంభించారు. ఈ వైద్య శిభిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులుకు ఉచితంగా వైద్య సేవలు పొందాలన్నారు. అందరికి మెరుగైన వైద్యమే లక్ష్యంగా గీతం అసుపత్రి ఆద్యరంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిభిరాన్ని శ్రీభరత్ సందర్శంచి, స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ఈ శిభిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీలసమస్యలు, క్షయ, మోకాళ్ళలో అరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. మాదవదారలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిభిరం ద్వారా స్థానికలలో ఆధికశాతం కంటి సమ స్యలు, వినికిడి, మోకాళ్ళు నొప్పి సమస్యలతో బాధ పడుతున్నాట్లు వైద్యలు గుర్తించారు.గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా బుదవారం 220 మందికి దంత పరీక్షలు, 250 మందికి కంటి వైద్య పరీక్షలు, 230 మంరికి స్త్రీ సంబంధిత పరీక్షలు, 220 మందికి సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో 29వ వార్డు ప్రెసిడెంట్ సత్యన్నారాయణ,తెలుగు దేశం నాయకులు సనపాల పాండు, ట్రస్ట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు విఓఎల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

**వేధింపులు ఆపాలి .. డిఆర్‌డిఏ పిడి ఆఫీసు వద్ద భారీ నిరసన**



విశాఖపట్నం : పొదుపు మహిళలకు అనేక రకాల సేవలను నిరంతరం అందిస్తున్న విలేజ్ ఆర్గనైజర్స్ అసిస్టెంట్స్ (విఓఎ)లకు ప్రభుత్వం అందిస్తున్న గౌరవ వేతనం, గ్రామ సంఘాల నుండి చెల్లించాల్సిన వేతనంలో తీవ్ర జాప్యానికి నిరసనగా రోజు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఎంవిపి కాలనీలో గల డి.ఆర్ .డి.ఏ.ఆఫీసు వద్ద వందలాది మహిళలు భారీ నిరసనను తెలియజేయడం జరిగింది. ఈ ఆందోళన కార్యక్రమానికి విఓఎల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి ముఖ్యవక్త హాజరై ప్రసంగించారు. ప్రభుత్వం జీతాలు ఇచ్చినప్పటి నుండీ పైస్థాయి సిబ్బంది వేధింపులు విపరీతంగా పెరిగాయన్నారు. మాకు పెంచిన వేతనాలు రాష్ట్రంలోనూ, జిల్లాలో 40 శాతం కూడా అందలేదు. అనేక మండలాల్లో చెక్‌బుక్కులు సిఎల వద్ద ఉంచుకుని వేతనాలు కూడా విడుదలకు అడ్డంకులు పెడుతున్నారు. అలాగై ప్రభుత్వం చెల్లించే గౌరవ వేతనం విఒఎల అకౌంట్‌లోనే జమ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. గ్రామీణ ప్రాంతంలో అనేక గ్రామాల్లో ఆదాయాలు లేని గ్రామ సంఘాలకు ఆదాయాలు సమకూర్చుతామన్న ప్రభుత్వ నిర్ణయం నేటికీ అమలు కాక వేతనాలు రాక అనేక ఆర్థిక ఇబ్బందుల్లో విఓఎలు పని చేయాల్సి వస్తోంది. ప్రభుత్వం ఇచ్చిన హామీలైన 5 లక్షల వరకు ఇన్సూరెన్స్, యూనిఫామ్, గుర్తింపు కార్డులు, రాజకీయ, అధికారుల వేధింపులు అరికట్టాలనే డిమాండ్లపై ఈ ఆందోళన నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వి.వి.శ్రీనివాసరావు, అధ్యక్షులు సిహెచ్.రూపాదేవి, కార్యదర్శి వెంకటేష్‌లు శ్రామిక మహిళా కన్వీనర్ ఎస్.అరుణ తదితరులు నాయకత్వం వహించారు. ఈ ధర్నాలో జిల్లాలో ఉన్న వి.ఓ.ఏ. వందలాది మంది హాజరయ్యారు.

## ఘనంగా రామునాయుడు జన్మదిన వేడుకులు

పరవాడ: మండల కేంద్రమైన పరవాడ తాజామాజీసర్పంచ్ చుక్కరాము నాయుడు జన్మదిన వేడుకులు పరవాడ వైసిపి కార్యలయంలో అంగరంఘవైభవంగా జరిగాయి. ముందుగా కేక్ కట్ చేసి నాయకులుకు,కార్యకర్తలుకు పంచిపెట్టారు. నియోజక వర్గ ఇన్‌ఛార్జి అన్నంరెడ్డి అదీప్ రాజ్ ,వైసిపిరాష్టసిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు,వైసిపి మండలపార్టి ప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు అయనకుజన్మదిన శుభాకాంక్షలు తెలియ పరిచారు.

అనంతరము అతిథిలు మాట్లడుతూ చుక్క రాము నాయుడు ఇటువంటిజన్మదిన వేడుకులుమరిన్నీ జరిపికోవాలనీ భగవంతున్నీ కోరుకుంటున్నామన్నీ అన్నారు. ఈకార్యక్రమంలో చుక్క రవి కుమార్, 55వవార్డుఅద్యక్షులు బట్టు సన్యాశిరావు, బండారు రామారావు, పైల అప్పలనాయుడు, పోతల అప్పలనాయుడు,నరేష్ మండ లములో గల వైసిపి నాయకులు అదికసంఖ్యలో పాల్గొన్నారు.

## మోదీ గో బ్యాక్ అంటూ నినాదాలు

నర్సీపట్నంః మార్చి 1న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశాఖపట్నం రాకను వ్యతిరేకిస్తూ గురువారం నర్సపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో మోడీ గో బ్యాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 సంవత్సరంలో ఏపికి బిజెపి ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, 2019 ఎన్నికలలో కూడా రాష్ట్ర ప్రజలను మోసగించడానికి మోదీ ప్రయత్నించడాన్ని తిప్పికొట్టాలన్నారు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ప్రత్యేక హోదా, విభజన హామీ లను డిమాండ్ చేసిన బిజెపి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోలేదన్నారు. వెనుకపడ్డ ఉత్తరాంధ్రకు బడ్జెట్‌లో అన్యాయమం చేసిందన్నారు. కుడి చేతితో ఇచ్చి ఎడమ చేతితో లాక్కొనట్లు నిన్న ప్రకటించిన రైల్వే జోన్ ప్రకటించి, వాల్తేరు డివిజన్‌ను రద్దు చేయాలని యోచిస్తున్నట్లు ప్రకటించారన్నారు.

## సాంకేతికలో నేషనల్ సైన్స్ డే వేడుకలు



మధురవాడ : ప్రపంచ వ్యాప్తంగా భారత దేశానికి యెనలేని గుర్తింపు తెచ్చిన రామన్ ఎఫెక్ట్ కనుగొనబడిన రోజు సందర్భంగా గురువారం సాంకేతిక విద్య సంస్థలో నేషనల్ సైన్స్ డే వేడుకలను నిర్వహించారు, ముఖ్య అతిధి హాజరైన ఏ.శ్రీనివాస రావు (ఐ.టి.ఎస్.) జనరల్ మేనేజర్ మాట్లాడుతూ 2050 నాటికీ భారతదేశం టెక్నాలజీ రంగంలో అగ్రస్థానంలో నిలుస్తుందన్నారు, విద్యార్థులు మన శాస్త్రవేత్తలను స్ఫూర్తిగా తీసుకొని రాణించాలని హితవు పలికారు.

ఈ కార్యక్రంలో ఆళ్వార్ దాస్ గ్రూప్ డైరెక్టర్ కె.ఎస్.పి.రావు, టెక్నాలజీ అండ్ మానేజ్మెంట్ ప్రిన్సిపాల్ డా.ఘనశ్యామ్, వివిధ విభగాధిపతులు, వివిధ కళాశాలల విద్యార్థులు , కళాల సిబ్బంది పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శం సీ.వీ.రామన్

### యువ సమన్వయకర్త చందన



విశాఖ సిటీః అతి పిన్న వయస్సులోనే విజ్ఞాన శాస్త్రం పట్ల అనురక్తిని పెంచుకుని నిరంతర పరిశొధనలతో భారతరత్నగా ఎదిగిన సర్ చంద్రశేఖరన్ వెంకటరామన్ నేటి యువతకు ఆదర్శప్రాయుడని నెహ్రూఏ యువకేంద్రం, విశాఖ జిల్లా సమన్వయకర్త జీ.చందన అన్నారు. ఆరిలోవలోని స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ లో గురువారం నాడు ఘనంగా నిర్వహించిన జాతీయ సైన్సు దినోత్సవానికి ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్స్టిట్యూట్ విద్యార్థులు నెలకొల్పిన శాస్త్ర ప్రదర్శనను తిలకించి ఉత్తమమైన వాటికి బహుమతులందించారు. నేటి యవతరం తమకు తామే ప్రశ్నించే ధోరణి అలవరచుకుని, దాని సాధనకు నిరంతర అభ్యాసం చేయాల్సిన అవసరం వుందని ప్రిన్సిపాల్ నరసింహ దాసు ఉద్భోధించారు.కార్యక్రమంలో విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహించి బహుమతులందించారు. 400 మంది విద్యార్థులు, అధ్యా పకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల ఆసుపత్రికి పాతికేళ్లు



అనకాపల్లి : నిరుపేదలకు సైతం ఆరోగ్యాన్ని కల్పించే దిశగా గత పాతికేళ్లుగా కళ్యాణి నర్శింగ్‌హోమ్ ముందుకు సాగుతుందని డాక్టర్ కె.కె.వి.ఏ.నారాయణరావు అన్నారు. నర్శింగ్‌హోమ్ ప్రారంభించి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ప్రైవేట్ ఆసుపత్రులు కేవలం ధనార్జన కోసం కాకుండా సగటు మనిషి ఆరోగ్యం కోసం పనిచేస్తే వైద్య రంగం పట్ల , వైద్యులు పట్ల గౌరవం పెరుగుతుందన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో గతంతో పోలిస్తే ఈ రోజున ఎంతో మెరుగైన సేవలందించడం శుభపరిణామమన్నారు. ఇదే సందర్భంగా నా కుమారుడు నితిష్, కుమార్తె శుశ్రుత వైద్య విద్యలో కొనసాగుతున్నారని వారిని పత్రికా ముఖంగా పరిచయం చేసారు. వైద్యులు సమాజం పట్ల భాధ్యతతో మెలగాలని ఆకాంక్షించారు. సామాజిక ఆరోగ్యానికి కూడా వైద్యులు కలిసి చేయ గలిగితే మంచిదని ఈ సందర్భంగా డాక్టర్ నారాయణరావు కోరారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గతంలో కళ్యాణి నర్శింగ్ హోమ్‌లో వైద్య సేవలు అందుకుని మెరుగుపడిన కొందరు డాక్టర్ నారాయణరావు సేవలను ఉద్ధేశించి మాట్లాడుతూ కాణీ ఖర్చు లేకుండా తమ లాంటి ఎంతో మంది పేదలకు వైద్య సేవలు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఇలాంటి వైద్యుడు ఊరికొకరుంటే చాలన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధ సోమేష్, ఆడారి శివాజి, కొణతాల గోవర్ధన్, కోరిబిల్లి పరి తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## అభినందన్‌ను నేడు విడుదల చేస్తున్నాం

మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై గురువారం ఆయన తమ పార్లమెంటులో ప్రసంగించారు. ఆధారాలు సమర్పించాలని నేను ముందుగానే చెప్పాను. పాకిస్థాన్ భూభాగంలో భారత్ దాడి చేసింది. ఆ తర్వాత రెండు రోజులకి పాక్‌కు భారత్ వివరణపత్రం అందజేసింది. ఈ పని ఇంతకు ముందే ఎందుకు చేయలేదు? అని ఆయన ప్రశ్నించారు. కాగా, పుల్వామా ఉగ్రదాడిలో జైష్-ఎ-మహమ్మద్ పాత్ర, పాక్ గడ్డపై ఉగ్రవాదుల కార్యకలాపాలు, నాయకత్వానికి సంబంధించి భారత్ బుధవారం పాకిస్థాన్‌కు వివరణపత్రం అందజేసిన విషయం తెలిసిందే.

చర్చలు జరపాలని నేను భారత్‌కు చెప్పాను. కానీ, వారి నుంచి స్పందన రాలేదు. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొంటున్న నేపథ్యంలో పాకిస్థాన్ మీడియా చాలా పరిణతితో వ్యవహరించింది. భారత్ విషయంలో మేము చాలా బాధ్యతాయుతంగా వ్యవహరించాము. పాక్ భూభాగంలో భారత్ దాడులు జరపకపోతే మేము కూడా భారత్ భూభాగంలో దాడులు జరపకూడదని భావించాము. పరిస్థితులు చేతులు దాటి పోయేలా వ్యవహరించకూడదు. లేకపోతే పాక్ ప్రతీకారం తీర్చుకుంటుంది. విషయాన్ని కొన్ని దేశాలు తప్పుగా అర్థం చేసుకుంటున్నాయి. యుద్ధం పరిష్కారం కాదు. కానీ, ఒకవేళ భారత్ ఏ చర్యలకైనా పాల్పడితే మేము తిప్పికొడతాం. కశ్మీర్ గురించి చర్చలు జరగడం కూడా చాలా ముఖ్యమైన అంశం. కశ్మీర్ వల్లే ఈ సమస్యలు తలెత్తుతున్నాయి. కశ్మీరీలు స్వాతంత్ర్యం కోరుకుంటున్నారు. ఉద్రిక్త పరిస్థితులు నెలకొల్పడం మన ఉద్దేశం కాదు. నేను భారత ప్రధాని మోదీతో సంప్రదింపులు జరపడానికి ప్రయత్నించాను అని ఇమ్రాన్ ఖాన్ వ్యాఖ్యానించారు. జెనీవా ఒప్పందాన్ని గౌరవించి, తమ పైలట్‌ను సురక్షితంగా తిరిగి పంపించాలని డిమాండ్ చేసింది. అగ్రరాజ్యం అమెరికా సహా, రష్యా, ఫ్రాన్స్, జపాన్, ఆస్ట్రేలియా తదితర దేశాలన్నీ భారత్‌కు అండగా నిలిచాయి.

## విశాఖ రైల్వే జోన్ రాష్ట్రానికే పరిమితం కావాలి

వ్యతిరేకిస్తున్నామని అన్నారు. విశాఖ రైల్వే జోన్ ప్రకటన కేవలం పత్రిక ప్రకటనలా వచ్చిందని రామ్మోహన్ నాయుడు విమర్శించారు. విధివిధానాలపై స్పష్టత లేదని అన్నారు. వాల్టేర్ డివిజన్‌ను విశాఖ రైల్వే జోన్‌లోనే కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.

విశాఖ రావాలంటే ప్రధాని మోదీకి భయం పట్టుకుందని, ఎందుకంటే అమిత్ షా జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ఆయనకు ఎదురైన పరిస్థితులు మోదీ చూశారని షా సభకు కనీసం 300 మంది కూడా హాజరుకాలేదన్నారు. గుంటూరులో మోదీ సభకు ప్రజలు నల్లజెండాలతో స్వాగతం పలికారని, మోదీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారని.. ఈ పరిణామాల నేపథ్యంలో నేడు శుక్రవారం విశాఖలో మోదీ పర్యటన సందర్భంగా ఈ మేరకు రైల్వే జోన్ ప్రకటించారని రామ్మోహన్ నాయుడు విమర్శించారు. కేవలం మోదీ సభ కోసమే కాకుండా.. రాష్ట్ర ప్రజల భవిష్యత్ కూడా కేంద్రం ఆలోచించాలని ఆయన అన్నారు.

## వీరోచిత సైనికులకు కృతజ్ఞతలు

శ్రమించాల్సిన అవసరముంది. దేశాన్ని కాపాడుతున్న వారికి పట్ల మనం కృతజ్ఞత చూపించాలి. వాళ్ళు ఉన్నందువల్లే దేశం అభివృద్ధిలో కొత్త శిఖరాలను అందుకోగలుగుతోంది. భద్రతా దళాల నైతిక విలువలు దెబ్బతీసేవిధంగా ఎలాంటి చర్యలను మనం చేపట్టరాదు. పాకిస్థాన్ మనల్ని విడదీయాలని చూస్తోంది. మనం సైనికుల్లా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముంది. శత్రువు మనల్ని అస్థిర పరచాలని చూస్తున్నాడు. ఉగ్రవాద దాడులు జరిపారు. మన అభివృద్ధిని అడ్డుకోవడమే వారి లక్ష్యం. వారి దుష్ట కుట్రలను ఎదుర్కొనేందుకు నేడు దేశపౌరులందరూ ఒక్కటిగా నిలబడ్డారు.

## నేడు ప్రధాని మోదీ విశాఖ రాక

ప్రధాని మోదీ హాజరుకానున్నారు. ప్రధాని సభకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. కమల నేతలు స్వాగత సత్కారాలు పలికేందుకు ముమ్మర ఏర్పాట్లు చేశారు. భారీ భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించేందుకు నగర బిజెపి శ్రేణులు సమాయత్తమయ్యారు. ఇందుకోసం సుమారు రెండు వేల పైచిలుకు పోలీసులు మొహరించారు. భద్రతా ఏర్పాట్లను విశాఖ సీపీ మహేష్ చంద్ర లడ్డా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ప్రధాని కటౌట్‌లు ఏర్పాటు చేశారు. కమల జెండాలు రెపరెపలాడుతున్నాయి. సభా ప్రాంగణంలో డాగ్ స్క్వాడ్ బృందాల తనిఖీలు చేపట్టారు. ప్రధాని మోదీ ప్రత్యేక విమానంలో విశాఖ చేరుకుని నౌకాదళ స్థావరమైన ఐఎన్ఎస్ డేగాలో విశ్రాంతి తీసుకుని రోడ్డు మార్గంగుండా రైల్వే గ్రౌండ్‌కు చేరుకుంటారు. ప్రధాని బహిరంగ సభకు సుమారు 50 వేల మందికి పైగా అభిమానులు, కార్యకర్తలు పాల్గొనున్నారని ఏర్పాటు చేశారు.

## జగనన్నతోనే రాష్ట్రంలో సుభిక్షం

### గారడీ బాబు డాబులకు మరోసారి మోసపోకండి .... నగరి ఎమ్మెల్యే రోజా



చోడవరం : గారడీ బాబు, డాబులకు రాష్ట్ర ప్రజలు మరోసారి మోసపోవద్దని వైసీపి రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు, నగరి ఎమ్మెల్యే రోజా అన్నారు. వైసీపి కార్యకర్తలు, మహిళలు, ప్రజలతో మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అధ్యక్షతన గురువారం చోడవరంలో నిర్వహించిన బహిరంగ సమావేశానికి ఆమె ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ ఐదేళ్లుగా రాష్ట్రానికి చీఢ పట్టిందని, దాన్ని వదిలించడానికి రైతాంగం పురుగు మందు వాడినట్లు ప్రజలు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలన్నారు. మహిళలను, ప్రజలను మరోసారి మభ్యపెడుతున్నారని, లేనిపోని పథకాల పేరిట కుప్పిగంతులు వేస్తున్న అధికార పార్టీ నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలని తెలిపారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా పట్టించుకోని సి.ఎం. ఇప్పుడు ధర్మపోరాట దీక్షలంటూ దొంగ నాటకమాడుతూ కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారన్నారు. మోదీతో సయ్యాటలు సాగని సి.ఎం. బాబు కాంగ్రెస్‌తో జట్టు కట్టడం, ఆ పార్టీ నేతలకే సహించలేదని తెలియజేసారు. ఎంతటికైనా బరితెగించే చంద్రబాబు విపరీత బుద్ధిని ప్రజలే అర్దం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే రాజన్న తనయుడు జగనన్నతోనే సాధ్యమని ప్రజలకు అర్దమయిందన్నారు. దీంతో ఎమి చేయాలో పాలుపోలేని అధికార పార్టీ నేతలు తలలు పట్టుకుంటున్నారని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలునాయుడు, అనకాపల్లి పార్లమెంటరీ అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్, వరదు కళ్యాణి, శరగడం చిన అప్పలనాయుడు, ఏడువాక సత్యారావు, మారిశెట్టి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధత ఉన్న నాయకుడు జగన్



హైదరాబాద్ : కేంద్ర మాజీమంత్రి, కాంగ్రెస్ సీనియర్ మహిళా నేత కిల్లి కృపారాణి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ఆమె గురువారం హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్‌లో సమావేశం అయ్యారు. అనంతరం వైఎస్ జగన్... కిల్లి కృపారాణికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కిల్లి కృపారాణి మీడియాతో మాట్లాడుతూ... నిబద్ధత ఉన్న నాయకుడు వైఎస్ జగన్. రాటుదేలిన రాజకీయ నాయకుడు వైఎస్ జగన్‌కు వచ్చే ఎన్నికల్లో ప్రజలు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రంలో ప్రతి అంశంపై వైఎస్ జగన్ ఓ అజెండా సెట్ చేస్తున్నారు. చంద్రబాబు దానికి రియాక్ట్ అవుతున్నారు. అజెండాను సెట్ చేసే వారే నాయకుడు అవుతారు. ప్రత్యేక హోదా నినాదం ఇంకా సజీవంగా ఉండటానికి కారణం వైఎస్ జగన్. వైఎస్సార్ సీపీ పోరాటాల వల్లే ఇప్పటికీ హోదా సజీవంగా ఉంది. చంద్రబాబుకు హోదాపై చిత్తశుద్ధి ఉంటే యూపీఏలో ఎందుకు చేరలేదు?. చంద్రబాబు గోడ మీద పిల్లిలా వ్యవహరిస్తున్నారు. ఎన్నికల ముందు పప్పుఉ బెల్లంలా ఏదో ఇస్తున్నారు. డబ్బుతో ఓటర్లను చంద్రబాబు కొనాలనుకుంటున్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలి. ప్రజాస్వామ్య వ్యవస్థను చంద్రబాబు దెబ్బతీశారు. నాలుగేళ్లు బీజేపీతో అంటకాగి, ప్రత్యేక హోదాను తీసుకురాలేదు. సంతలో పశువుల్లా వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేశారు.

# విజయభాను

సంపాదకీయం

## బ్రిటన్‌కు ఎదురుదెబ్బ!

హిందు మహా సముద్రంలోని చాగోస్ ద్వీప సముదాయాన్ని బ్రిటన్ వీలైనంత వేగంగా మారిషస్‌కు అప్పగించాలంటూ అంతర్జాతీయ న్యాయస్థానం చెప్పడం వలస పాలన కింద మగ్గిన దేశాలకు ఎంతో ఊరట కలిగించేదిగా ఉన్నది. బ్రిటన్ ఈ ద్వీప సముదాయాన్ని తమకు అప్పగించకపోవడాన్ని మారిషస్ ఐరాస సర్వ ప్రతినిధి సభ ముందుకుతెచ్చింది. సర్వ ప్రతినిధి సభ ఈ వివాదంపై 2017లో అంతర్జాతీయ న్యాయస్థానం అభిప్రాయాన్ని కోరింది. ఇప్పుడు అంతర్జాతీయ న్యాయస్థానం వెల్లడించిన అభిప్రాయాన్ని బ్రిటన్ తప్పనిసరిగా పాటించాలనే నిబంధన లేదు. కాకపోతే ఈ దీవులపై తమకు హక్కు ఉన్నట్టు బ్రిటన్ ఇంతకాలం చేస్తున్న వాదన చెల్లదని స్పష్టమైపోయింది. ఇది మారిషస్‌కు నైతికంగా బలం చేకూరుస్తుంది. ఈ వివాదాన్ని అంతర్జాతీయ న్యాయస్థానానికి అప్పగించకుండా అడ్డుకోవాలని మొదట్లోనే బ్రిటన్ ప్రయత్నించింది. కానీ అంతర్జాతీయ న్యాయస్థానానికి అప్పగించాలన్న ప్రతిపాదనకు భారీ ఎత్తున 94 దేశాల మద్దతు లభించింది. బ్రిటన్‌కు మద్దతుగా పదిహేను దేశాలు మాత్రమే నిలిచాయి. 65 దేశాలు ఓటింగ్‌కు హాజరుకాలేదు. యురోపియన్ దేశాల నుంచి కూడా బ్రిటన్‌కు మద్దతు లభించలేదు. మూడవ ప్రపంచ దేశాలు మారిషస్ పట్ల సంఘీభావాన్ని ప్రదర్శించాయి. భవిష్యత్తులో అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పును ప్రాతిపదికగా చేసుకొని సర్వప్రతినిధి సభ ఈ వివాదాన్ని చర్చిస్తుంది. బ్రిటన్‌కు మరోసారి ఎదురుదెబ్బ తప్పదు. చాగోస్ ద్వీప సముదాయంలోని డీగో గార్షియా దీవిపై అమెరికా సైనిక స్థావరం కూడా ఉన్నది. ఈ దీవులపై తమ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి, ఆ ద్వీపవాసుల హక్కుల కోసం మారిషస్ అలుపెరుగని పోరాటం సాగించడం అభినందనీయం. రెండవ ప్రపంచ యుద్ధానంతరం బలహీనం గా మారిన బ్రిటన్ తమ వ్యాపార ప్రయోజనాలను కాపాడుకుంటూనే, తమ వలస రాజ్యాలకు స్వాతంత్ర్యం ఇవ్వాలని నిర్ణయించింది. ఈ క్రమంలో 1968లో మారిషస్ దీవులకు స్వాతం త్ర్యం ఇవ్వడానికి మూడేండ్ల ముందు, దీని నుం చి చాగోస్ దీవులను విడదీసి తమ భూ భాగంగా ప్రకటించుకున్నది. చాగోస్ దీవుల్లోని డీగో గార్షి యా దీవిని అమెరికాకు సైనిక స్థావరంగా ఉపయోగించుకోవడానికి అప్పగించింది. ఇందుకు పరిహారం కూడా పొందింది. ఆసియా, ఆఫ్రికా దేశాల్లో దాడులకు అమెరికా ఈ డీగోగార్షియాను ఉపయోగించుకుంటున్నది. ఇరాక్, ఆఫ్ఘనిస్థాన్‌పై దాడులు కూడా ఇక్కడినుంచే జరిగాయి. సైనిక స్థావరం నెలకొల్పుకుంటున్న నేపథ్యంలో బ్రిటన్ ఈ దీవుల నుంచి వేలాదిమంది భూమి పుత్రులను ఇతర ప్రాంతాలకు బలవంతంగా తరలించింది. ఈ తరలింపు క్రమంలో స్థానికులు నానాయాతనలు పడ్డారు. కొందరు మరణిస్తే, మరికొందరు ఆత్మహత్య చేసుకున్నారు. కొందరు బాలికలు వ్యభిచార కూపంలో మగ్గిపోయారు. ఇప్పటికే వేర్వేరు దేశాల్లో చెదిరిపోయి ఉన్న ఈ ద్వీపాల స్థానికులకు సొంతగడ్డ మీదికి చేరడం దశాబ్దాల స్వప్నం. వీరు తమ హక్కుల కోసం కోర్టుల చుట్టూ తిరిగారు. బ్రిటన్ హైకోర్టు వీరికి రాచరికకాలం నాటి నిబంధనను ఉపయోగించింది.

## మోడీ పర్యటనను వ్యతిరేకిస్తున్న వామపక్ష పార్టీలు



ములగాడ: మల్కాపురం జోన్ వామపక్షాల పార్టీ నాయకులు ఆధ్వర్యంలో గురువారం మల్కాపురం ప్రధాన కూడలి వద్ద నిరసన తెలియజేశారు సిపిఐ సిపిఎం పార్టీల నాయకులు అందరూ కలిసి ప్రధాన మంత్రి మోడీ విశాఖ పర్యటన వ్యతిరేకిస్తూ వినుత రీతిలో నల్లని కుండలు చేత పెట్టి మోడీ గో బ్యాక్ మోడీ గో బ్యాక్ అంటూ నినాదాలతో హోరెత్తించారు ఈ సందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ దృష్ట పరిపాలన తో దేశమంతా అట్టడుగు పోయిందని కార్పొరేటర్ వ్యవస్థకు బిజెపి ప్రభుత్వం పలుకుతుందని దీనిలో భాగంగానే రాఫెల్ కుంభకోణంలో అంబానీ తో చేతులు కలిపి కుంభకోణాన్ని తెరతీశారని వీటితో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతుందని రాష్ట్రానికి ఇచ్చిన హామీలను ఇప్పటివరకు నెరవేర్చలేదని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు ఈ నిరసనలో సిపిఐ నగర నాయకులు సత్యానందం సిపిఐ జోన్ నాయకులు రాంబాబు సిపిఎం జోన్ కార్యదర్శి ఆర్ లక్ష్మణ మూర్తి పైడిరాజు నూకరాజు ఆర్ విమల జి అప్పారావు మీసాలు రెడ్డి దేవరాజు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు

### జాతీయ సైన్స్ దినోత్సవం చిప్పాడలో

## జెడ్పీ స్కూల్‌లో విజ్ఞానప్రదర్శన



భీమునిపట్నం : భీమిలి మండలం చిప్పాడ లో గల జెడ్పి హై స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విజ్ఞాన ప్రదర్శన్ నిర్వహించారు. ముఖ్య అతిది గా ఎం ఇ ఓ కె.ఎ. బాలమణి హజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సి.వి.రమణ కని పెట్టిన రామన్ ఎఫెక్ట్ ఇదే రోజున ధ్రువ పరిచిన సంద ర్భంగా బారత ప్రభుత్వ జాతీయ సైన్స్ డే దినోత్సవం గా ప్రకటించారని విద్యార్థులకు ఈ కార్యక్రమం వలన పరిశోదన బావం శాస్త్రీయ ఆలోచన అలవడు తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో చిట్టివలస జెడ్పీ స్కూల్ హెచ్.ఎం. పి. మురళీ మోహన రావు, దీవిస్ సిబ్బంది ఇ. ఎస్. నాగరాజు, చిప్పాడ ప్రెసిడెంట్ స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగదీష్‌కు శుభాకాంక్షల వెల్లువ



అనకాపల్లి : అనకాపల్లికి చెందిన బుద్ద నాగజగదీష్‌కు పలువురు శుభాకాంక్షలు తెలియజేసారు. రాష్ట్ర తెలుగు దేశంపార్టీ అధ్యక్షులు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న, ఏడు ఎమ్మెల్సీ స్దానాలను భర్తీ చేయడం జరిగింది. అందులో స్దానిక సంస్దల నుండి విశాఖ జిల్లా అభ్యర్దిగా బుద్ద నాగజగదీష్‌కు స్దానం కల్పించారు. ఎంవివిఎస్ మూర్తి మరణంతో ఈస్దానాన్ని జగదీష్‌తో బర్తీ చేయడం పట్ల తెలుగుదేశంపార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. పరమేశ్వరీ పార్క్ జంక్షన్‌లో బాణాసంచాకాల్చారు. అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవిందసత్యనారాయణ తెలుగుదేశంపార్టీ నాయకులు మళ్ల సురేంద్ర, మలసాల ధనమ్మ, డాక్టర్ కాంద్రేగుల నారాయణరావు, పొలిమేర నాయుడు, తదితరులు ఆయనకు పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలియజేసారు. విషయం తెలియడంతో పెద్ద ఎత్తున కార్యకర్తలు ఆయన నివాసానికి చేరుకుని, అబినందనలు తెలియజేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి ఈసందర్బంగా నాగజగదీష్ అభినందనలు తెలియజేసారు.

కష్టపడి పనిచేసిన ప్రతీ కార్యకర్తకు న్యాయం జరుగుతుందని, చెప్పడానికి తన నియామకమే నిదర్సనమని నాగజగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో టి. ప్రసాద్, పీలా భూలోకనాయుడు, విల్లూరి వెంకటరమణ, బొడ్డేడ మురళీ తదిరులు హర్సం వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు.

## నా కుమారుడిని చూసి గర్వపడుతున్నాను..

ఐఏఎఫ్ వింగ్ కమాండర్ అభినందన్ తండ్రి వర్ధమాన్

న్యూఢిల్లీ: తన కుమారుడు, ఐఏఎఫ్ వింగ్ కమాండర్ అభినందన్‌ను చూసి తాను గర్వపడుతున్నానని మాజీ ఎయిర్ మార్షల్ ఎస్. వర్ధమాన్ తెలిపారు. అభినందన్ ప్రస్తుతం పాకిస్థాన్ ఆర్మీ అదుపులో ఉన్న విషయం తెలిసిందే. ఆయన సురక్షితంగా తిరిగి రావాలని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన తండ్రి వర్ధమాన్ మీడియాతో మాట్లాడుతూ... నా కుమారుడు క్షేమంగా తిరిగి రావాలని కోరుకుంటున్న ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

## ఘనంగా టైలర్స్ డే



భీమునిపట్నం : భీమిలి లో శ్రీ నూకాంబిక టైలర్స్ వేల్ ఫేర్ అసోసియేషన్ ఆద్వర్యంలో టైలర్స్ డే ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికి పంపిణి చేశారు. అనంతరం ఈ సందర్భముగా అసోసియేషన్ అద్యక్షులు మొల్లి శ్రీను మాట్లాడుతూ రడిమేడ్ దుస్తులు వచ్చాక టైలర్స్ కు ఉపాది అంతంత మాత్రం గా వున్నాదని మాకు ప్రభుత్వం ఉపాది కలిపించాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులు గా కట్టమూరి సత్యనారాయణ, మైలపల్లి షణ్ముఖరావు ,అసోసియేషన్ కార్య దర్శి హరి, వెంకటరావు, ముఖ్య సలహాదారులు జీ.నారాయణరావు, లక్ష్మణరావు, ఎస్.ఎం.మొహి ద్దీన్ తదితరులు ల్గొన్నారు. అలాగే తగరపువలస డివిజన్ లో టైలర్స్ డే సందర్భంగా టైలర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిదిగా భీమిలి ఇన్ చార్జ్ చిక్కాల. విజయబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తగరపువలస డివిజన్ ప్రెసిడెంట్ కొప్పల రమేష్, పద్మనాభం మండల పార్టీ అధ్యక్షులు కాళ్ళ నగేష్ కుమార్, 4వ వార్డు ప్రెసిడెంట్ సోంబాబు, తమ్మిన సూరిబాబు, మాజీ సర్పంచ్ తమ్మిన రామలక్ష్మణ మరియు అసోసియేషన్ పెద్దలు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### జగనన్న రాకతోనే

# ఆంధ్రాలో నవరత్నాల వెలుగులు

- వైకాపా పోరాటాల ఫలితమే రైల్వే జోన్
- విశాఖ పార్లమెంటరీ నియోజక వర్గ పార్టీ కార్యాలయ ప్రారంభం



విశాఖ సిటీ : ఆంధ్రాలో ప్రతీ ఇంటా వెలుగు నిండాలంటే రాబోవు రోజుల్లో జగనన్న ముఖ్యమంత్రి కావాలని, ఆయన ప్రవేశపెట్టిన తొమ్మిది సంక్షేమ పథకాలతో (నవరత్నాలు) రాష్ట్రం సశ్యశ్యామలం అవుతుందని వైఎస్సార్ సీపీ విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు తైనాల విజయ కుమార్, సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ తెలియజేశారు. గురువారం ఎంవిపి డబుల్ రోడ్‌లో నూతనంగా నిర్మించిన విశాఖ పార్లమెంటరీ నియోజక వర్గ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యాలయ ప్రారంభానంతరం సమన్వయకర్తలతో నవరత్నాల లోగో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ అధ్యక్షుడు తైనాల విజయకుమార్ మాట్లాడుతూ ఎలక్షన్ జోష్ అనేది మన విశాఖలో బాగా కనిపిస్తోందన్నారు. ప్రత్యేక హోదా సాధనకై అసెంబ్లీతో పాటు పార్లమెంట్ స్థానాన్ని గెలుపొందడం ముఖ్యమన్నారు. జగనన్న రాకతో ఆంధ్రాలో నవరత్నాల వెలుగులు నిండుతాయని ఆయన జోస్యం చెప్పారు.

ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ ఒక్క ఫోన్ కాల్‌తో ఈ సభకు ఎంతమంది రావడం సంతోషంగా ఉందన్నారు. తన మీద జగన్ పెట్టిన నమ్మకాన్ని శిరసా వహిస్తానన్నారు. ఇరవై ఐదు సంవత్సరాలుగా నిజాయితీగా వ్యవహరిస్తాను అన్నారు. విజయప్రసాద్ మాట్లాడుతూ ఎం వివిసత్యనారాయణ పార్టీలోకి తీసున్నా తదుపరి పార్టీలో జోష్ పెంచారన్నారు. ఎంవివి పలు క్రీడలు ,సాంస్కృతిక పోటీలు నిర్వహించారన్నారు. పేద విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాలు, కంటి ఆపరేషన్స్ ఎంవివి నిర్వహించారన్నారు. అనైతిక విలువల రాజకీయం చేస్తున్న చంద్రబాబుని గద్దె దింపాలన్నారు. శ్రీనివాస్ వంశీకృష్ణ మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి అయితే ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా రావడం తథ్యమన్నారు.

అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ , తెలుగు దేశం ప్రభుత్వాలు ఆంధ్రాని మోసం చేశాయన్నారు. చంద్రబాబు స్వార్థం కోసం అందరినీ మోసం చేస్తూ, ఆయన విలాసాల కోసం ఫ్లైట్ ఖర్చు ఆకాన్నంటుతున్నాయన్నారు. చంద్రబాబుకు మాట మీద నిలబడటం చేతకాదన్నారు. ఇప్పుడేమో మళ్లీ ప్రత్యేకహోదా అంశంతో ప్రజల్ని మభ్యపెడుతున్నారు. ఏ ఎండకి ఆ గొడుకు పట్టడం చంద్రబాబు కి అలవాటే నన్నారు . మాటపై నిలబడే మనిషి మన జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. జగన్ నవరత్నాలను కాపీ కొడుతున్న చంద్రబాబుపై తెలుగుదేశం నాయకులే గుస్సా అవుతున్నారన్నారు. జగన్ సీఎం అయితే ప్రతి ఒక్క కార్యకర్తే , సీఎంనే అన్నారు. విశాఖ పార్లమెంట్ అభ్యర్థి ఎంవివి సత్యనారాయణను భారీ మెజారిటీ గెలిపించాలన్నారు. సత్యనారాయణ నిస్వార్థి, ప్రజలకు సేవ చేద్దామని రాజకీయాల్లోకి వచ్చారు అని అన్నారు.



గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ విశాఖ కేంద్రంగా విశాఖ రైల్వే జోన్ కేంద్రం మెడలు వంచి వైఎస్ జగన్ సాధించాం. మరో యాభై రోజుల్లో అధికారంలోకి మనం రావడం తథ్యం అన్నారు.

కోలా గురువులు మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి కావడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. గాజువాక సమన్వయకర్త నాగిరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు అందుబాటులో వుండేటట్టు ఎంవివి సత్యనారా యణ ఈ కార్యాలయాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి మాట్లాడుతూ రాబోవు రోజుల్లో వైఎస్‌ఆర్ సీపీ అధికారంలోకి వచ్చి అభినందన సభలు ఇంతకంటే వెయ్యిరెట్లు పెద్దసభలను నిర్వహించాలని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. యలమంచిలి సమన్వయకర్త కన్నా బాబు రాజు మాట్లాడుతూ వైస్సార్సీపీలోకి వలసల పర్వం కొనసాగుతోందన్నారు.



మత్యకార సాంప్రదాయం ప్రకారం ఎంవివి సత్యనారాయణను ఘనంగా సత్కరించిన దృశ్యం

ఈ ప్రారంభోత్సవంలో ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించి వైకాపా కుటుంబ సభ్యులు, కే కే రాజు, అధికార ప్రతినిధి కొయ్యా ప్రసాద రెడ్డి, నగర మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరి, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు మారుతి ప్రసాద్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, పార్లమెంటరీ మహిళా అధ్యక్షురాలు పీలా వెంకట లక్ష్మి, గండి జ్యోతి, స్టేట్, వివిధ అనుబంధ సంఘాల నేతలు, అభిమానులు, కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2560004

## ఇంటర్ పరీక్షల్లో 11మంది గైర్హాజర్

చీడికాడ : మండల కేంద్రంలో ఆదర్శ జూనియర్ కళాశాలలో ప్రారంభమైన ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షల్లో 11మంది గైర్హాజరయ్యారని సీఎస్.మహేష్ తెలిపారు. ఈ కేంద్రంలో మొదటి సంవత్సరం మొదటిరోజు 277 మంది పరీక్షలు రాయాల్సి వుండగా 266మంది హాజరయ్యారని, పరీక్ష కేంద్రంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నామని పరీక్ష కేంద్రం చీఫ్ సెక్రటరీ కె.మహేష్ తెలిపారు.

## ప్రజలంతా కలిసిమెలిసి ఉండాలి
### సీఐ విజయ్‌కుమార్

ఎస్.రాయవరం : గ్రామాల్లో ప్రజలు పార్టీలకు అతీతంగా కలిసి మెలిసి ఉండాలని నక్కపల్లి సిఐ ఎస్.విజయ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రం ఎస్.రాయవరంలో ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలందరూ కలిసి ఉండాలన్నారు. ఎన్నికల సమయంలో ఎవరూ గొడవలు పడరాదని ఎన్నికలు 5 సంవత్సరాలకు ఒక సారి వస్తాయని అన్నారు. ఓటును నిర్భయంగా వినియోగిం చుకోవా లని, ఎటువంటి ప్రలోభాలను పట్టికోనవసరం లేదని అన్నారు. స్వేచ్ఛగా ఓటు వేసే అధికారం మనకు ఉందని అన్నారు. ఈ కార్య క్రమంలో ఎఎస్ఐ రమణ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద విద్యా సంస్థలో
## అంతర్జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



విశాఖపట్నంః స్థానిక శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థలో గురువారం అంతర్జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యా సంస్థల కరస్పాండెంట్ డాక్టర్ ఒమ్మి రఘురామ్ సైన్స్ శాస్త్రవేత్త సి.వి.రామన్ చిత్రపటానికి పూల మాల వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ సైన్స్ యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. మన దేశంలో ప్రతీ ఏటా ఫిబ్రవరి 28న సైన్స్ దినోత్సవం నిర్వహిస్తారన్నారు. రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టిన సి.వి.రామన్ తన ఫలితాలను ఈ రోజునే దృవపరుచుకున్నాడన్నారు. ఆయన ఈ ఫలితాలను దృవపరిచిన ఈ రోజునే నేషనల్ సైన్స్‌డేగా జరుపుకుంటున్నామన్నారు. 1930లో నోబెల్ బహుమతికి ఎంపికైన ఈయన 1954లో భారతరత్న బహుమతిని అందుకున్నా రన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శించి వాటి వివరాలను వివరించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక ముఖ్య ఉద్దేశ్యాలను విద్యార్థులకు రఘురామ్ వివరించారు. ప్రజల్లో దాగివున్న మూఢనమ్మకాలను తొలగించి జన విజ్ఞాన వేదిక చేపడుతున్న ప్రయత్నాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో వివేకానంద సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడీ విశాఖ రాకను వ్యతిరేకిస్తూ
## టీడీపీ నాయకుల నిరాహారదీక్ష



భీమునిపట్నం : తెలుగు వారిని మోసం చేసిన ప్రధాని మోడీ గో బ్యాక్ అన్న నినాదం తో భీమిలి పాత బస్టాండ్ వద్ద భీమిలి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ సి.హెచ్.విజయ్ బాబు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు రిలే నిరాహారదీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 2014 ఎన్నికల్లో లో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా, ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లా లకు ప్రత్యేక ప్యాకేజీ, విశాఖ కేంద్రంగా వాల్తేరు డివిజన్ కలుపుకొని రైల్వే జోన్ ఏర్పాటు చేస్తామని, విశాఖలో గిరిజన విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేస్తామని. జాతీయ ప్రాజెక్టు గా పోలవరానికి సంపూర్ణ నిధుల సహకారాలు బిజెపి ప్రభుత్వం అధికారం లోకి వస్తే అందజేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగున్నర సంవత్సరాలు కావస్తున్నా ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయకపోగా ఆంధ్ర రాష్ట్రంలో ప్రాంతాల మధ్య విభేదాల పెడుతున్నారని అన్నారు. భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత ఆంద్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పిన మోడీ ఇంతవరకూ ఇవ్వ కుండా, ఆంధ్రప్రదేశ్ కు తీవ్ర అన్యాయం చేసా రని చెప్పారు. ఎన్ని చేసిన ఇంత వరకు హోదా గురించి ప్రదాని మోడి మాట్లాడక పోవ డం బాధ కరమని అన్నారు. ఈ కార్య క్రమం లో ఎం.పి.పి యరబాల కృష్ణ వేణి, జడ్పీ టీసీ సరగడ అప్పా రావు, కొప్పల రమేష్, డి.ఎ.ఎన్.రాజునరేంద్ర కుమార్ పాల్గొన్నారు.

## చీడికాడ ఎంపీడీవోగా వాసుదేవరావు

చీడికాడ : చీడికాడ మండలం ఎంపీడీవోగా పడాల వాసు దేవరావు బాధ్యతలు చేపట్టారు. చీడికాడ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న ఆర్ఎం గ్లాడ్స్ ఎన్నికలు బదిలీలో భాగంగా తూర్పు గోదావరి జజిల్లా పెదపూడి మండలానికి బదిలీ కాగా ఆ స్థానం ఖాళీ ఏర్పడడంతో చీడికాడ సూపరిండెంటెంట్ రాజేశ్వరి బాధ్యతలు చేపట్టారు. ఆ స్థానంలో శ్రీకాకుళం జిల్లా డ్వామా కార్యాలయంలో ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్‌గా విధులు నిర్వహిస్తున్న వాసుదేవరావును ప్రభుత్వం నియమిస్తూ ఆదేశాలు జారీ చేయడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు.

## మహిళల అభివృద్ధి
## జనసేనతోనే సాధ్యం
### జనసేనలోకి పలువురు మహిళలు చేరిక

అచ్యుతాపురం : మహిళల అభివృద్ధి జనసేన అద్యక్షులు పవన్ కళ్యాణ్ తోనే సాధ్యమని యలమంచిలి నియోజకవర్గ జనసేన నాయుకులు సుందరపు సతీష్ అన్నారు .గురువారం అచ్యుతాపురం పార్టీ కార్యలయంలో పూడిమడక , కొత్తపట్నం గ్రామాలకు చెందిన పలువురు మహిళలు జనసేన పార్టీ లోకి చేరారు .వారందరికీ ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .ఈ సందర్భంగా సుందరపు సతీష్ మాట్లాడుతూ జనసేన పార్టీకి రోజు రోజు కు ప్రజాదరణ పెరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పైలా , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పైడివాడ అగ్రహారం
## కనకదుర్గమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం



సబ్బవరం : మండలంలోని పైడివాడ అగ్రహారంలో కనకదుర్గ మాంబ అమ్మవారి పండుగ అత్యంత వైభవంగా గురువారం జరిగింది. తెల్లవారుజాము నుండే భక్తులు ఆలయం వద్ద క్యూలో నిల్చొని అమ్మవారికి పూజలు జరిపి తమ మొక్కులు చెల్లించుకున్నారు. టిడిపి నాయకులు దుర్గనాయుడు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. అమ్మవారికి ధూప, దీప, నైవేద్యాలతో పూజలు జరిపారు.

సాయంత్రం చిడతలు, నేలవేషాలుతో అమ్మవారికి ఊరేగింపు కార్యక్రమం పురవీధులలో విద్యుత్ అలంకరణలతో భారీ మందుగుండు సామాగ్రితో అత్యంత వైభవంగా జరిగింది. సాయంత్రం 6 గంటలకు కోలాటం, 6.30 ని,,ల నుండి 10.30ని,,ల వరకు డాన్స్ బేబి డాన్స్ కార్య క్రమం జ రిగింది. రాత్రికి ప్రేమపూజారులు అనే సాంఘిక నాటకం కడు రమ్యముగా జరిగింది. మొత్తం ఈ పండుగ చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ పండుగ కన్నుల పండుగగా జరిగిందని చెప్పవచ్చును.

## దొంగతనము కేసును ఛేదించిన పరవాడ పోలీసులు



పరవాడ, గొర్లివానిపాలెం గ్రామల్లోసుమారు ఐదుతులాలు బంగారము, కేజివెండి,పదివేలు రూపాయాలు దొంగలించారు .ఈ కేసునుపరవాడ క్రైం పోలీసులు చౌకచక్యంగా కేసునుచేదించి

పరవాడ: మండల కేంద్రమైన పరవాడ బిసి కోలనీలో ఫిబ్రవరి 15వతేదీన ఒకపూరీగుడిసెలో సుమారుపదివేలు రూపాయాలు దొంగతనము జరిగింది.అదేవిధంగా ఫిబ్రవరి 19వతేదీన పరవాడ మండలము గొర్లివానిపాలెం గ్రామంలో ఒకఇంట్లోబంగారము, వెండి అభరణాలు దొంగతనము జరిగింది. బాదితులు ఇచ్చిన ఫిర్యాదుమేరకుపరవాడపోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. సిపి మహేష్ చంద్రలడ్డా ఇచ్చిన ఉత్తర్వులు మేరకు క్రైం అదనపుడిసిపి వి.సురేష్ బాబు,క్రైంఎసిపి పర్యవేక్షణలో ఖచ్చితమైన సమాచారము ప్రకారము క్రైం సిఐ ఎమ్ .అవతారము అద్వర్యంలో ఎఎస్ ఐ బి.వై.నాయుడు,హెడ్ కానిస్టేబుల్ మురళి వివిదప్రాంతములో పర్యటించి చివరకి లంకెలపాలెం జంక్షన్ వద్ద నమ్మిశ్రీకాంత్ తండ్రిరంజిత్ మరియు కీలు జయహర్షవర్ధన్ తండ్రి తాతారావు వీరు ఇద్దరునిందితులునుపట్టుకున్నామని అన్నారు. గురువారము గాజువాక స్టేషన్లులో ఏర్పాటుచేసిన విలేఖరు సమావేశంలో నిందుతులు గురించివెల్లడించారు. ఈనిందుతులు నిందుతులునుపట్టుకున్నారనిసిఐ అవతారము తెలిపారు. నిందుతులువద్ద నుండినలభైతోమ్మిది గ్రామాలు బంగారముఅరువందలఇరవైఏడు గ్రాములు వెండిమరియుమూడువేలు రూపాయాలు నగదు స్వాధీనము చేసుకున్నామని అన్నారు. శ్రీకాంత్ పై గాజువాక, మల్కాపురము, దువ్వాడ స్టేషన్లు పాతకేసులున్నాయిని పోలీసులు తెలిపారు.

**సి బుక్ పడిపోయింది**

యానం యూకెవి నగర్ చెందిన పేచ్చెట్టి వనిత W/o. ప్రసాద్ ఈ నెల 23న ఇంటి నుండి జిరాక్స్ తీసేందుకు యానాం వస్తుంటే మార్గంమధ్యలో సి బుక్ పడిపోయింది రిజిస్టర్ నెంబర్ py04 9363, రిజిస్టర్ తేదీ 27-02-2015, validity 26-02-2030 గల సి బుక్ పడిపోయింది దొరికిన వారు ఈ దిగువ నెంబర్ కి తెలియజేయగలరు.

డోర్ నెంబర్ 9-2-075
ఫోన్ నెంబర్ :
8686232373

## విజయనిర్మలకు న్యాయం జరిగే వరకూ పార్టీ

భీమునిపట్నం : సంగివలస వై సి పి కార్యాలయం లో భీమిలి పట్టణ కమిటీ నాయకులు విలేఖరులు తో సమావేశం నిర్వహించారు. వై.సి.పి పట్టణ ప్రధాన కార్యదర్శి జీరు వెంకట రెడ్డి మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా భీమిలి సమన్వయకర్తగా కొనసాగిన అక్కరమని విజయనిర్మల న్యాయం జరిగే వరకు భీమిలి మున్సిపాలిటీ లో ఎటువంటి పార్టీ కార్యక్రమాలు నిర్వహించ కుండా ప్రస్తుత భీమిలి సమన్వయకర్త అవంతి శ్రీను చర్యలు తీసుకోవాలని కోరారు ఇప్పటికే పార్టీ స్థాపించిన నాటి నుండి పార్టీ నమ్ముకుని ఉన్న మా లాంటి సీనియర్ నాయకులు ను వదిలి కొత్త కార్యకర్తలతో పార్టీ కార్యక్రమాలు నిర్వహించడం చాలా బాధ కలిగించిందని ఆయన అన్నారు అదే విధంగా భీమిలి నియోజకవర్గ సమన్వయకర్తగా కొనసాగిన అక్కరమాని విజయనిర్మలకు న్యాయం జరిగిన వెంటనే మేం కూడా పార్టీ కార్యక్రమంలో పాల్గొంటామని కరాఖండిగా తేల్చి చెప్పారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు వాసుపల్లి ఎల్లజి రావు కె రామ సూరప్పడు భీమిలి పట్టణ యువజన విభాగం అధ్యక్షులు బిశీగిహరి కిరణ్ రెడ్డి ఉప్పాడ నాగేశ్వర రావు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## గొర్లెవానిపాలెం గ్రామంలో
## మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు

సబ్బవరం : మండల కేంద్రంలో మేజర్‌పంచాయితీలో భాగమైన గొర్లెవానిపాలెం గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా ఉమారామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగునని ఆలయ ధర్మకర్త గొర్లె అచ్చెంనాయుడు ఒకప్రకటనలో గురువారం తెలిపారు. తులసి, కుంకుమ, బిల్వపత్రపూజా మహోత్సవం జరుగునని తెలిపారు. 2వ తేదీన శనివారం ఉదయం 9 గంటలకు పూజా సంకల్పం, 4వ తేదీ సోమవారం రాత్రి 8.30 ని,,లకు కళ్యాణం జరుగునని మహాశివరాత్రి సందర్భంగా సాయంత్రం 5.30 ని,,లకు సహ్స్ర జ్యోతిర్లింగార్చన జరుగునని భక్తులు స్వహస్తాలతో జరుపబడునని తెలిపారు. మహాశివరాత్రి పర్వదినమున మహాశివునికి రాత్రి లింగోద్భవ కాలము అనగా రాత్రి 11.30 ని,,ల నుండి తెల్లవారజామున 3 గంటల వరకు మహన్యాసపూర్వక రుద్రాభిషేకం జరుగునని తెలిపారు. 2వ తేదిన విఘ్నేశ్వరపూజ, అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు లక్ష తులసి పూజా కార్య క్రమం 3 వతేదీన వేదపారాయణం, విశేష హోమంలు , మధ్యాహ్నం మహిళలచే లక్షకుంకుమార్చన, 4 వతేదీన ఉదయం 4 గంటల నుండి మహాశివరాత్రి పర్వదినమున భక్తుల గోత్ర నామములతో అభిషేకములు జరుగునని తెలిపారు. 4వ తేదీ రాత్రికి 8.30 ని,,ల నుండి ఉమారామలింగేశ్వరస్వామి శ్రీలక్ష్మి సత్యనారాయణ స్వామి, శ్రీకోదండ సీతారామస్వాములు కళ్యాణ మహోత్సవం జరుగునని తెలిపారు. 3వ తేదీ ఆదివారం సాయంత్రం డ్యాన్స్ బేబి డాన్స్ కార్యక్రమం జరుగునని 5 వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి స్వామి వారి అన్నదాన కార్యక్రమం జరుగునని ఆలయ ధర్మకర్త తెలిపారు.

## మోడీ రాష్ట్రానికీ ద్రోహం చేశారు
### తిరుపతి వెంకన్న సాక్షిగా.. నమ్మించి వంచన చేశారు




విశాఖపట్నంః అన్యాయంగా అర్థరాత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విభజించి ప్రధాని మోదీ అన్యాయం చేశారు. ఓదార్చడం కోసం ప్రత్యేక హోదా ఇస్తామని, కంటి తుడుపు చర్యగా హామీ ఇచ్చి నమ్మించి మోసం చేశారని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ధ్వజమెత్తారు. ఇచ్చిన నిధులు కూడా వెనక్కీ తీసుకున్న ఘనత మీకే దక్కుతుంది, ఏపిలో అడుగుపెట్టే అర్హత కూడా మీకు లేదని మోదీపై విరుచుకుపడ్డారు. అయ్యా! మీరు చేసిన ద్రోహ నికి తెలుగు ప్రజలు ఆగ్రహంతో ఊగిపోతున్నారు. మీకు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. 2019 ఎన్నికల్లో కనీసం డిపాజిట్లు కూడా రావు. రైల్వేజోన్ ప్రకటనలోనూ వంచన చేశారు. ప్రధాని మోడీ రాష్ట్రానికీ తీరని ద్రోహం చేశారని, అనాథ బిడ్డలా.. రాష్ట్రానీ వదిలేసి ఇప్పుడు ఏముఖం పెట్టుకొని విశాఖ వస్తున్నారని నిలదీశారు. తిరుపతి వెంకన్న సాక్షిగా నమ్మించివంచన చేశారని మోదీపై ధ్వజమెత్తారు. కనీసం రాష్ట్రంలో అడుగుపెట్టినపుడేనా ఆనాడు మీరు ఇచ్చిన మాటలు మీకు గుర్తుకువచ్చేలా చేయాలని వెంకన్నను వేడుకున్నారు. ఇచ్చిన నిధులను కూడా వెనక్కి తీసుకున్న ఘనత మీకే దక్కుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీలో కనీసం అడుగు పెట్టడానికీ కూడా మీకు అర్హత లేదని దుయ్యబట్టారు. మీరు చేసిన ద్రోహానికి తెలుగు ప్రజలు ఆగ్రహంతో ఊగిపోతున్నారన్నారు. మీకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. నమ్మించి నట్టేట ముంచిన మీకు తగిన గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు. 2019 ఎన్నికల్లో కనీసం డిపాజిట్లు కూడా మీ పార్టీకి రావని తేల్చి చెప్పారు. రైల్వేజోన్ ప్రకటనలోనూ పెనువంచన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రాలకు మేలుచేసి ఏం ముఖాలు పెట్టుకొని మిఠాయిలు పంచుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం రాష్ట్ర ప్రజలను మరోమారు మోసం చేశారని మండిపడ్డారు. మోడీ గో బ్యాక్ నినాదంలో.. జీవీఎంసీ గాంధీ విగ్రహం ముంగిట ఎమ్మెల్యే సారథ్యంలో మూడు రోజులుగా అలుపెరగకుండా నిరసనలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో బాపు ఆనంద్, రామానంద్, చినరెహమాన్, భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు, ప్రజలు నిరసనల్లో పాల్గొన్నారు.

## PUBLIC NOTICE

Notice is hereby given that sri Dandu. Devi Rao, S/o. late Nukanna, Dandu Gurunath, S/o Dandu Devi Rao and Dandu Raghunath Rao S/o.Dandu Devi Rao, Gorisetti Anuradha, D/o.Devi Rao, Seela Chandravathi, D/o.Devi Rao said to be absolute owners vide doc.No: 2988/16, dt:08-06-16, SRO : Bhimili bearing nearest Door No: 15-18-27, Alfa Company near, it is more fully described in the schedule below has offered to sell the same to the Smt.B.Madhulatha W/o.B.Ramanna for valuable consideration and has accordingly entered into an Agreement.

Anybody who has any beneficial interest in the said property or in any way having objection for the said sale may send their objections to the undersigned within a period of Ten days from the date of publication of this notice failing which the undersigned shall presume that nobody has objection for the said and the transaction of the sale will be completed by registering the sale deed.

**SCHEDULE**

Visakhapatnam, Sub-registry-Bheemunipatnam, Nerallavalasa Taluka, Nearest Door No: 15-18-27, Assessment No:1089001370; Ward No: 24, Block No:18, Town Survey No:1516 extent 1040.6 Sq.yards Town Survey No:1517 Extent 435.6 Sq.yards, these two survey numbers the total extent are 1476.2 Sq.yards or 1240.008 Sq.Meters are within the limits of Bheemunipatnam Sub Registrar Office, Visakhapatnam Dist.

**EAST : Thati Pendi**
**SOUTH : Schedule land belong K.Lakshmi Durga her family**
**WEST : Visakhapatnam to Bheemili Beach Road**
**NORTH : Schedule land belong Dandu. Koteswara Rao his family**

**P.JAGANNADHA RAO**
**P.GANGOPADHYAYA**
**Advocates,**
**55-7-5, H.B.Colony,**
**Visakhapatnam-22.**
**Cell No: 8008 537 885**

**మహారాజశ్రీ విశాఖపట్టణం పన్నెండవ అదనపు జిల్లా జడ్జి కోర్టు**

**A.S.310/2018**

**Between :**
**Coastal Local Area Bank Limited.,**
**Gopalapatnam Branch, Visakhapatnam ...Appellant**
**And:**
**Mudili Srinivasa Rao & others ...Respondents**

**R1** ముదిలి శ్రీనివాసరావు S/o. గౌరినాయుడు
D.No.58-24-60, గవర వీధి, బుచ్చిరాజుపాలెం, విశాఖపట్టణం.
పెద్దబుడిది గ్రామము, GM వలస మండలం, విజయనగరం జిల్లా.
**R3** శ్రీమతి ముదిలి మంగమ్మ W/o M.శ్రీనివాసరావు Rest-do-
**R4** ముదిలి గౌరినాయుడు Rest-do-

**నోటీసు**

O.S.513/2017 దావాలో సదరు మహారాజశ్రీ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి విశాఖపట్టణం 22-06-2018వ తేదీ డిక్రీ ధరిమిలా సదరు అప్పిలెంట్ కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంకు లిమిటెడ్ వల్ల అప్పీలు చేయబడి ఈ కోర్టులో రిజిష్టరు చేయబడినదని యీ అప్పీలును విమర్శణ చేసే కొరకు **25-03-2018 పగలు 10-30 గం॥లకు** యీ కోర్టు వారు నిశ్చయించి వున్నారని తెలియజేయడమైనది.

మీ పక్షమై మీరు గాని, మీ ప్లీడరుగారు గాని యీ అప్పీలులో మీ నిమిత్తము యీ వాజ్యమును మీ పరోక్షమందు విమర్శ చేసి తీర్పు యివ్వబడును.

మరియు సదరు తేదీన ముందే చేయుటకు మీ వాదనను దాఖలు చేయని యెడల, మీ హాజరు లేనట్టుగా అప్పీలు విచారించబడి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

**K.V.S.V.Prasada Rao**
**Advocate for Appellant**
**58-19-50, Butchirajupalem,**
**Visakhapatnam-530 027.**
**Cell : 9848310733, 8985083127**

# విశాఖ రైల్వే జోన్ ప్రకటనపై హర్షం

## బిజెపి కన్వీనర్ రాజాన సన్యాశినాయుడు



అచ్యుతాపురం : కేంద్ర ప్రభుత్వం విశాఖ రైల్వే జోన్ ప్రకటించడం హర్షణీయమని యలమంచిలి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రాజాన సన్యాశినాయుడు అన్నారు. గురవారం స్థానిక పార్టీ కార్యలయంలో నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ ప్రజల కోరిక నెరవేరిందని ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌కు ధన్యవాదాలు తెలిపారు. మార్చి 1న ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా చైతన్య బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు టిడిపి ప్రభుత్వం పేరు మార్చి అమలు చేస్తున్న పథకాలును ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంతిన భక్త సాయిరాం, మండల పార్టీ అద్యక్షులు రాజాన రాజు, పల్లి రాజుబాబు, మేరుగు కాసుబాబు తదితరులు పాల్గొన్నారు .

# దోమల నివారణకు చర్యలు

కాత్రేనికోన : కాత్రేనికోన మండలం కాత్రేనికోన పంచాయతీ పరిధిలోని దోమల నివారణకు చర్యలు చేపట్టారు. గురువారం దోమలు బెడద తగ్గించేందుకు పంచాయతీ ఆధ్వర్యంలో సిబ్బంది ఆటో పై పారిశుధ్య కార్మికులు పొగను వెదజల్లారు. ఇప్పటివరకూ మండలం లో దోమల బెడద విపరీతంగా పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈవిషయమై ఈనాటికి అధికారులు స్పందించి చర్యలు తీసుకున్నారు. దీని కారణంగా మండలంలో దోమల బెడద తగ్గే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## నా గెలుపుకి ఎదురే ఉండదు - దొన్నుదొర



అరకులోయ : వై.ఎస్.అర్ కాంగ్రెస్ పార్టీ పుట్టినప్పటి నుండి పార్టికి కట్టుబడి పని చేస్తున్నాను అని అరకులోయ నియోజక వర్గ సీనియర్ తాజామాజి సమన్వయ కర్త సివేరి.దొన్నుదొర గురువారం నాడు పత్రికల వారితో మాట్లాడుతూ 2014 లో ఎం.ఎల్.ఎ టికెట్ కోసం ఆశించాను. కాని కిడారి.సర్వేశ్వర రావు టికెట్ ఇస్తే నేను పార్టీకి కట్టుబడి అతనికి అత్యదిక మెజారిటితో అద్భుతంగా గెలిపించాను. ఈ సారి నేను ఉపాద్యాయ వృత్తిని రాజీనామ చేసి ప్రత్యక్షంగా రాజకీయంలోకి వచాను జగన్ అన్నను మన్యంలో పార్టి బలోపేతం చేసి పార్టీ కార్యక్రమాలు కన్న తల్లిల సేవ చేస్తున్నాను. 2019 లో నాకు ఎం.ఎల్.ఎ టికెట్ ఇస్తే అత్యదిక మెజార్టీతో గెలుస్తాను, గెలిచి సత్తా చాటుతాను ప్రత్యర్థి నుండి ఎటువంటి ప్రతి ఘటన ఉండదు. నా గెలుపుకి ఎదురే ఉండదు. ఎవ్వరు ఎదురు వచిన తట్టుకోలేరని పత్రికల వారికి తెలిపారు. అలాగే నియోజక వర్గ ప్రజలు దొన్నుదొరకు జేజేలు కొట్టి మన్యంలో దొన్నుదొర అన్న రాజ్యం కావలి అంటున్నారు.

## భారత వాయుసేన సైనికులకు అభినందనలు తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



పెదగంట్యాడ : పాకిస్తాన్‌లో ఉగ్రవాది స్థావరాలపై భారత వాయుసేన సైనికులు జరిపిన ఆపరేషన్ అద్భుతంగా నిర్వహించారు. ఈ ఆపరేషన్ సక్సెస్ కావడంతో యావత్ భారతదేశ ప్రజలు భారత వాయుసేన సైనికులకు అభినందనలు తెలియజేస్తున్నారు. దీనిలో భాగంగానే రాష్ట్ర పీసీసీ ఆదేశాల మేరకు గాజువాక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూడా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. పెదగంట్యాడ జంక్షన్ గాంధీ విగ్రహము వద్ద నిర్వహించిన అభినందనల కార్యక్రమంలో ఐఎన్‌టియుసి అధ్యక్షులు మంత్రి రాజశేఖర్, జెర్రిపోతుల ముత్యాలు సైనికులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

### కాత్రేనికోనలో టైలర్స్ డే వేడుకలు

# విలియమ్స్ హోవేకు ఘన నివాళులు



కాత్రేనికోన : కాత్రేనికోన మండలం మావులమ్మ గుడి సమీపంలో గురువారం విత్తనాల వెంకటవరప్రసాద్ అధ్యక్షతన టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ నవోదయ అభ్యుదయ టైలర్స్ ఆధ్వర్యంలో కాత్రేనికోనలో కుట్టు మిషన్ టైలర్స్ సమావేశమయ్యారు. కుట్టు మిషన్ సృష్టికర్త అయిన విలియమ్స్ హోవే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుట్టు మిషన్ సృష్టించడం ద్వారా ఎంతో మందికి నేటికీ ఉపాధి లభిస్తుందని కుట్టు మిషన్ గర్వకారణమని సుబ్బారావు అన్నారు.

అనంతరం వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు, పిల్లలకు చాక్లెట్స్ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో భాషా, సుబ్బారావు, గణేష్, వెంకటేశ్వరరావు, బి.శ్రీను, డి.శ్రీను,శ్రీనివాసరావు, రవి, సత్తిబాబు, పరంజ్యోతి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# లంకెలపాలెంలో మోడీపాలనపై టిడిపి శ్రేణులు నిరశన



పరవాడ: 56వ వార్డు లంకెలపాలెంలో గురువారము రైతు శ్రీనువాసురావు అద్వర్యంలో మోడీపాలనకు వ్యతిరేకంగా టిడిపి శ్రేణులు నిరశన వ్యక్తము చేసారు. ఈ నిరశనకు ముఖ్యఅతిథిగా స్దానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి హజరై నిరశన వ్యక్తము చేసారు. అనంతరము అయన మాట్లడుతూ ఆంధ్రాకు న్యాయం చేయని మోడీ ఏమిఅని విశాఖలో పర్యటిస్తారని అన్నారు. ప్రత్యేకహెూదా హమీ విషయంలో మోడీ తీరని లోటు చేసారు అని అన్నారు. మండల కేంద్రమైన పరవాడ సంతబయలు కూడా టిడిపి శ్రేణులు నిరశన వ్యక్తము చేసారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి టిడిపి ఇనచార్జి బండారు అప్పలనాయుడు, ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, జడ్పిటిసి పైల జగన్నాదరావు,మంత్రిపాలెం మాజీ సర్పంచ్ జర్రిపోతుల అప్పారావు, మాదంశెట్టి నీలబాబు, వియ్యపు చిన్నా, అట్టా సన్యాశి అప్పారావు, బుగిడి గోవింద, పైల రామచంద్రరావు, ఇందల కోండలరావు, బొండాసన్ని దేముడు, గండి మహేష్ మరియు మహిళలు అదికసంఖ్యలో పాల్గొన్నారు.

# రైల్వే జోన్ పై అపోహలు అనుమానాలు వద్దు

## - ఎంపి హరిబాబు



విశాఖపట్నం: కొత్తగా కేంద్రం ప్రకటించిన సౌత్ కోస్ట్ జోన్ పై అనుమానాలు అపోహలు పడవద్దని విశాఖ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కంభంపాటి హరిబాబు అన్నారు. గురువారం ఉదయం సోషల్ మీడియా క్లబ్ రాష్ట్ర అధ్యక్షుడు సన్ మ్మూర్తి ఆధ్వర్యంలో బి జె పి పార్టీ కార్యాలయంలో కలిసి రైల్వే జోన్ కేటాయింపు పై హర్షం వ్యక్తం చేస్తూ హరిబాబుకు ఇతర బి జె పి నాయకులని కలిసి అభినందించారు. ఈ సందర్భంగా సన్ మూర్తి ఉత్తరాంధ్ర మొత్తాన్ని కొత్తజోన్ పరిధిలోకి తీసుకు రావాలని, అరకు వరకు ఈ కొత్త జోన్ పరిధిలోనే ఉంచాలని విజ్ఞప్తి చేసినప్పుడు అయనపై విధంగా స్పందించారు. ఆంధ్రప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశలో ప్రధాని ఈ నిర్ణయం చేసారని తప్పకుండ ఇది ప్రజలు ఆశించిన రీతిలోనే ఉంటుందన్నారు. భారతీయ రైల్వేలో ఏ జోన్లో వచ్చిన ఆదాయమైనా మొత్తం రైల్వే కె చెందుతుందనే విషయాన్నీ గ్రహించాలన్నారు. డివిజన్ విభజన పరిపాలన సౌలభ్యం కోసం పునర్విభజనలో భాగంగానే మార్చడం జరిగిందని దీనికి రాద్దాతం చేయాలిసిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులకు ప్రోత్సాహం ఇస్తున్న కేంద్రం నరేంద్ర మోడీ రాకను అందరు స్వాగతించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ సి పీవీఎన్ మాధవ్, బి జె పై జాతీయ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, నగర అధ్యక్షులు ఎన్ నాగేంద్ర, నాయకులూ ఎం ఎల్ ఎన్ శ్రీనివాస్, మాజీ మంత్రి మాణిక్యాలరావు, మాజీ కేంద్ర మంత్రి పురందేశ్వరి తదితరులతో పాటు సోషల్ మీడియా ప్రతినిధులు కొల్లిమల్లి శ్రీను, పట్నాయకుని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత జీవితం సంతోషంగా, ఆనందంగా సాగాలి

## - అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి



విశాఖపట్నం: విశ్రాంత జీవితం సంతోషంగా, ఆనందంగా కొనసాగాలని జివియంసి అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి పేర్కోన్నారు. జివియంసి కాన్ఫరెన్స్ హాలులో గురువారం ఆయన రిటైరైన 14 మంది ఉద్యోగులకు సన్మానించారు. జివియంసిలో పనిచేసి ఆనందంగా రిటైర్ అవడం కూడా ఒక అదృష్టంగా పేర్కోన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.



గురువారం అమరావతి సెక్రెటరీ ఆవరణలో సెక్రటరీ కార్యదర్శికి తెలుగుదేశం పార్టీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన దువ్వ వరపు రామారావు నామినేషన్ వేయడం జరిగింది ఈ సందర్భంగా విశాఖపట్నం జిల్లా నుండి ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి విశాఖ అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నరవ పైడిరాజు 42 వార్డు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భోగినేని సుబ్బారావు చౌదరి ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి దేవగుప్తాపు రమేష్ తెలుగుదేశం నాయకులు బి. సత్యనారాయణ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిపై సమీక్ష

పెద్దాపురం: సార్వత్రిక ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూ.చ. తప్పకుండా నిర్వహించడానికి పోలీసు, రెవెన్యూ యంత్రాంగం సమన్వయంతో పని చేయవలసిన అవసరం ఉందని ఆర్.డి.ఓ. మరియు ఆర్వో ఎస్ఎస్‌విబి వసంతరాయుడు తెలిపారు. గురువారం ఆర్డీవో కార్యాలయంలో పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో ఆర్‌డిఓ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గత సార్వత్రిక, ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ సంబంధించి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వివరాలను ఆర్డీవో పోలీసుశాఖ అధికారులనుండి సేకరించారు. ఈ నెల 24వ తేదీ నుండి నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రభుత్వానికి సంబంధించి ప్రచార హెూర్డింగ్లను తొలగించడం, రాజకీయవేత్తల విగ్రహాలను ముసుగు వేయడం లాంటి అంశాలపై మున్సిపల్ కమీషనర్ నుండి వివరాలను సేకరించడం జరిగింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిన అనుసరించి ఎన్నికల అధికారులు పనిచేయాలని ఆర్,డి.ఇ. సూచించడం జరిగింది. ఈ సమావేశంలో గత మూడు రోజులుగా నియోజకవర్గంలో ఉన్న 211 పోలింగ్ కేంద్రాలను పోలీస్, రెవెన్యూ, సెక్టార్ అధికారులు పరిశీలించిన పిమ్మట ప్రజా సేకరణ ద్వారా తయారుచేసిన నివేదికను కంప్యూటర్‌లో పొందుపరిచిన వాటిపై అధికారులతో ఆర్డీవో చర్చించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డిఎస్పీ సిహెచ్ రామారావు, సిఐ యువకుమార్, సామర్లకోట ఎస్సై కిషోర్, పెద్దాపురం మున్సిపల్ కమీషనర్ బి.ఆర్. శేషాద్రి, పెద్దాపురం, సామర్లకోట తాహిసిల్దారులు కె. గోపాలకృష్ణ, నరసింహారావు, మున్సిపల్ టిపీవో భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

# గణిత శాస్త్రం సమాజానికి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోంది




## వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు

ఏ.యూః గణిత శాస్త్రం సమాజానికి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. గురువారం ఉదయం ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో అప్లయిడ్ మేథమేటిక్స్ విభాగం నిర్వహించిన రీసెంట్ ఇన్వెన్షన్స్ అండ్ ఇనోవేషన్స్ ఇన్ మేథమేటికల్ సైన్సెస్ రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నూతనత్వంలో ఆలోచనలు చేయడం ఎంతో అవసరమన్నారు. గణిత శాస్త్రంలో ఆధునిక పోకడలను వివరించే దిశగా సదస్సు నిలుస్తుందన్నారు.

ఏయూ మాజీ వీసీ ఆచార్య కోనేరు రామక్రిష్ణ రావు మాట్లాడుతూ వ్యక్తిగా అభివృద్ధి చెందడంతో పాటు విలువను పెంపొందించుకోవడం అవసరమన్నారు. విలువలు లేని జీవనం వ్యర్థమన్నారు. సమాజంలో గణిత శాస్త్రం మార్పుకు నాందిగా నిలుస్తుందన్నారు.

ఆదికవి నన్నయ వర్సిటీ మాజీ వీసీ ఆచార్య పి.జార్జి విక్టర్ మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో గణితం ఎంతో కీలకమన్నారు. గణిత అధ్యాపకులంటే తనకు ఎంతో ఇష్టమని, వీరు రాజకీయాలకు కొంత దూరంగా ఉంటారన్నారు.

సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.వినోద రావు మాట్లాడుతూ గణితం లేని సమాజాన్ని, జీవనాన్ని ఊహించడం సాధ్యంకాదన్నారు. ప్రకృతిని గమనించి అనేక గణిత సూత్రాలు వచ్చాయన్నారు.

ఐఐపిఇ సంచాలకులు ఆచార్య వి.ఎస్.ఆర్.కె ప్రసాద్ మాట్లాడుతూ మనిషికి అక్షరాలు, అంకెలు ఎంతో అవసరమన్నారు. సదస్సు చైర్మన్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ సదస్సులో జాతీయ విద్యాసంస్థల నుంచి ఆచార్యులు పాల్గొంటున్నారన్నారు. విభాగాధిపతి ఆచార్య ఎం.విజయశాంతి తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా సదస్సు ప్రత్యేక సంచికను, ఆచార్య ఉమామహేశ్వర రావు తైలవర్ణ చిత్రాన్ని అతిథులు ఆవిష్కరించారు.

కార్యక్రమంలో ఆచార్య కె.వెంకటేశ్వర్లు, కె.ఎల్.ఎన్ స్వామి, రమణ రావు, నాగరాజ రావు, సీతాపతి, సూర్యనారాయణ, రమణ రావు, రాధాక్రిష్ణ రెడ్డి, భారతి, సి.వి రామన్ తదితరులు పెద్దసంఖ్యలో ఆచార్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

**ఘన సత్కారం....**

ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్‌గా సేవలు అందించి పదవీ విరమణ చేస్తున్న ఆచార్య ఉమామహేశ్వర రావును ఘనంగా సత్కరించారు.

## మోడీ గో బ్యాక్ నల్లజెండాలతో నిరసన

యలమంచిలి: మోడీ ఆంధ్రాలో అడుగుపెట్టే నైతిక హక్కు లేదని వెంటనే తిరిగి వెళ్లిపోవాలనిగురువారం యలమంచిలి పట్టణంలో స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ కొఠారు సాంబ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు కార్యకర్త లు నల్ల జెండాలు పట్టుకొని, మోడీ గోబ్యాక్ అంటూ నినా దాలు చేసుకుంటూ పట్టణ ప్రధాన రహదారి గుండా తన నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడు తూ ప్రదాని మోడీ నవ్యాంధ్ర సాధన కోసం ప్రత్యేక హోదా ఇస్తానని మాట మరిచారని, పోలవరం కాలువ పూర్తి చేసేందుకు కూడా అంతరాయాల కలిగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం కార్యదర్శి మల్ల కొండ బాబు, పట్టణ కార్యదర్శి పెట్టా శ్రీను, నాయకు లు ఆడారి వెంకట్, బాబ్జి, కౌన్సిలర్లు చందర్రావు, పండు శ్రీను, గోపి, సూరిబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ గాజుగ్లాసు గుర్తు ప్రచార కార్యక్రమము



గాజువాక : గాజువాక నియోజకవర్గంలో జనసేన పార్టీ ని బలోపేతం చేస్తూ , జనసేన పార్టీ ఎన్నికల గుర్తు అయిన గాజుగ్లాసు గుర్తును ప్రజలందరికీ తెలిసే విధంగా ప్రచార కార్యక్రమం కొనసాగుతుంది. దీనిలో భాగంగా గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో గాజువాక జనసేన నాయకులు , గాజువాక ప్రధమ శాసనసభ్యులు చింతలపూడి వెంకటరామయ్య ఆధ్వర్యంలో గాజువాక నియోజకవర్గం 59 వ వార్డు 65 వ వార్డు గ్రామాలకు సంబంధించిన బీహెచ్‌పివి వారాంతపు సంత లో టీ పంపిణీ కార్యక్రమము , జనసేన పార్టీ సిద్ధాంతాలను జనసేన పార్టీ ఎన్నికల గుర్తు అయిన గాజు గ్లాసు ప్రచార కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా సంతకు వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి వారికి జనసేన గుర్తు అయిన గాజుగ్లాసులో " టీ " నీ చింతలపూడి చేతులమీదుగా అందించి వారికి జనసేన పార్టీ సిద్ధాంతాలను మేనిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చందు , చోడిపిల్లి ముసలయ్య, విరోతి రాజు, సంద్రాన భాస్కర్ నాయుడు, కురిటి నాగేశ్వరరావు, సాలాపు మురళి, కోన హరి , కంచిపాటి ప్రకాష్, కోటినీ రాజు,పరిమిశెట్టి సంతోష్ , జనపరెడ్డి వంశీ ,గుమ్మడి ఆనంద్ గోపిశెట్టి గణేష్ కంచిపటి రవి, నేతిటి సనత్ కుమార్ , నూకరాజు, వంశీ, శ్రీకాంత్, కొండలరావు, వంశీ, కాకి మధు, తాండ్రంగి త్రినాధరావు , యాదగిరి ప్రసాద్, మజ్జి శ్రీను, రాజు, పెతంకము శెట్టి నాయుడు, మరియు జనసేన మహిళా నాయకులు సాలాపు సాయి ప్రమీల , సుహసనీ, కడవలి ఉమ తదితరులు పాల్గొన్నారు.





వైఎస్ఆర్ సీపీ ఉత్తర నియోజకవర్గ మాజీ సమన్వయకర్త, రాష్ట్ర కార్యనిర్వహణ అధికారి సనపల చంద్రమౌళిని యలమంచిలి నియోజకవర్గ పార్టీ పరిశీలకునిగా నియమిస్తూ వైఎస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## కనువిందు చేసిన కూచిపూడి, ఒడిస్సీ

### - ఐసీసీఆర్ భాగస్వామ్యంతో నటరాజ నృత్యవసంతం

విశాఖపట్నం: నాట్యం ఉత్కృష్టమైన భారీయ సంస్కృతిక వైభవాన్ని చాటింది. ఒడిస్సీ కూచిపూడి నాట్య ప్రదర్శనలు ప్రేక్షకుల్ని రస ఝురిలో ఓలలాడించాయి. ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ (ఐసీసీఆర్) భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్‌లో యునెస్కోవారి అంతర్జాతీయ డ్యాన్స్ కౌన్సిల్ సభ్యత్వం, ఐఎస్ఓ9001-2008 యోగ్యతాపత్రం కలిగిన ప్రతిష్ఠాత్మక సంస్థ నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమీ (ఎన్ఎండీఏ) గురువారం సాయంత్రం కళాభారతిలో ఏర్పాటు చేసిన నాట్య ప్రదర్శనలు ఆద్యంతం ప్రేక్షకుల్ని కట్టిపడేశాయి.

గణేశ పంచరత్న స్తుతి అంశంతో నగరానికి చెందిన యువ కూచిపూడి నాట్యకారిణి రచన ఎల్ ఎల్ వెప్రా ఉత్సవ ప్రదర్శలకు శుభారంభాన్నిచ్చారు. ద్వితీయాంశంగా సీతా ప్రవేశ దరువు చక్కగా ప్రదర్శించి సభాసదుల హర్షధ్వానాలందుకున్నారు. కళారత్న గురు ఏబీ బాలా కొండలరావు నృత్యపరికల్పన చేసిన 'వచ్చెను అలమేలు మంగ..' అంశంతో మరోసారి ప్రేక్షకుల్ని మంత్ర ముగ్ధుల్ని చేశారు. బెంగళూరుకు చెందిన ఒడిస్సీ నాట్యకారుల



ద్వయం లీనా మొహంతి, నిర్లిప్తా పట్నాయక్ గురు దుర్గా చరణ్ రణ్‌భీర్ నృత్యపరికల్పన చేసిన 'ధర ధరేంద్ర నందిని..' అంశంతో ప్రేక్షకుల్ని మైమరపించారు. . నిర్వాహకుల తరపున ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, నటరాజ్ మ్యూజిక్ అకాడెమీ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తిన విక్రమ్ గౌడ్ కళాకారుల్ని దుశ్శాలువ, జ్ఞాపిక, ద డ్యాన్స్ ఇండియా విశిష్ఠ సంచికలతో సత్కరించారు. విశేష సంఖ్యలో హాజరైన ప్రేక్షకులతో ఆడిటోరియం కళకళలాడింది.




## 24 గంటల నిరాహార దీక్షను జయప్రదం చేయండి



పెదగంట్యాడ, : స్టీల్ కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం మార్చి 6న జరిగే 24 గంటల నిరాహార దీక్షను జయప్రదం చేయండి అని స్టీల్ గుర్తింపు యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె అయోధ్య రామ్, వైటి దాస్‌లు పిలుపునిచ్చారు. ఈ రోజు స్టీల్ ఎల్ఎమ్ఎమ్ పార్కులో 24 గంటల నిరాహార దీక్ష గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం సింటర్ ప్లాంట్ విభాగాధిపతి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జరిగిన స మావేశంలో జె అయోధ్యరామ్ మాట్లాడుతూ హెచ్ఆర్ఎ సమస్యలపై మార్చి 8 జరిగే ఆర్ఐఎన్ఎల్ బోర్డు సమావేశంలో సాను కూలంగా నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమోషన్లలో ఇంజనీరింగ్ విద్యార్హత ఉన్న వారికి ప్రాధాన్యత కల్పించాలని ఆయన కోరారు. కొత్తగా చేరిన వారిపై ఈఆదారపడిన వారి తల్లిదండ్రులు ఆదాయ పరిమితి పెంపు వల్ల వారికి కనీసం విఎస్ జిహెచ్ సౌకర్యం కల్పించగలరని ఆయన వివరించారు. ఈ సమస్యల పరిష్కారం కోరుతూ ప్లాంట్‌లోని వివిధ విభాగాధి పతుల కార్యాలయాల ఎదుట ధర్నాలు, వారికి వినతిపత్రాలను అందజేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

ఇప్పటికైనా యాజమాన్యాలు పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో స్టీల్ గుర్తింపు యూనియన్ నాయకులు జె సింహాచలం, బి అప్పారావు, యు రామస్వామి, బొడ్డు పైడిరాజు, దొమ్మేటి అప్పారావు, డి సురేష్‌బాబు, యం౦ పెంటయ్య, యు వెంకటేశ్వర్లు, తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో..విజ్ఞానం పెంచేందుకే నో బ్యాగ్ డే



అక్కయ్యపాలెం: జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో.. ఉత్సా హంగా. ప్లే విత్ డైస్ విజ్ఞానం తోపాటూ..విద్యార్థుల్లో. చురుకుదనం పెరుగుతుంది. విశాఖ, అక్కయ్యపాలెం, జీవీ ఎంసీ ప్రాథమిక పాఠశాలలో.. గురువారం నో బ్యాగ్ డేను ఘనంగా నిర్వహించారు. వి ద్యార్థులతో..ప్లే విత్ డైస్ గేమ్ లు నిర్వహించారు.

విద్యార్థు ల్లో విజ్ఞానం పెంచేందుకు ఈ గేమ్ ఎంతగానో ఉపయోగ పడుతుందని పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఆశాదేవీ తెలి పారు. విజ్ఞానంతో పాటూ విద్యార్థుల్లో చురుకుదనం, పరిశీలన శక్తి కూడా ఎంతగానో పెరుగుతుందన్నారు. ప్లే విత్ డైస్ గేమ్లో విద్యార్థులు ఆడు కుంటున్న సమయంలోనే.. విజ్ఞానానికి సంబంధించిన పలు అంశాలు బోధించడం, వివరించడం, ప్రశ్నించడం, సమాధానాలు చెప్పడం... జరుగుతుందన్నారు. ముఖ్యంగా పిల్లల్లో జ్ఞాన పరిశీలనకు ఇదే మంచి మార్గమని వివరించారు. ఉపాధ్యాయులు వరలక్ష్మీ వెంకటలక్ష్మీ విద్యార్థులతోప్లేవిత్ డైస్ ఆడించారు.

### యలమంచిలి నియోజకవర్గంలో

## కదంతొక్కిన జనసేన మోటార్ బైక్ ర్యాలీ

యలమంచిలి: యలమంచిలి నియోజక వర్గంలో జనసేన పార్టీ రోజుకోరీతిలో ప్రచారంలో ముందంజలో ఉంది. జనబాటతో పాటు మోటార్ బైక్‌ల ర్యాలీ, గాజుగుర్తుపై అవగాహన వంటి కార్యక్రమాలు యలమంచిలి నియోజక వర్గ నేత సుందరపు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో జోరుగా జరుగుతున్నాయి, దానిలో భాగంగా మోటార్ బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టారు. సుందరపు విజయ్‌కుమార్ ఆధ్వర్యం లో జరిగిన ఈ ర్యాలీకి జనసేన పార్టీ అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ కార్యదర్శి పార్ధసారధి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఆంధ్రప్రదేశ్‌లో పతునమవుతున్న రాజకీయ విలువలను కాపాడడంలో పాటు ప్రతి పౌరుడు గర్వపడే విధంగా జనసేన పాలన అందించ నుందని చెప్పారు. రాష్ట్రంలో ప్రధాన పార్టీలుగా చెప్పుకుంటున్న తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజల్లోకి వెళ్లలేకపోతున్నారని ఆరోపించారు. ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని చెప్పారు. పవన్‌కళ్యాణ్ ఎక్కడికి వెళ్లినా ప్రజలు స్వచ్ఛందంగా బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. జనసేన పార్టీ యలమంచిలి నియోజకవర్గ నేత సందరపు విజయ్‌కుమార్ మాట్లాడుతూ యలమంచిలి నియోజకవర్గం అభివృద్ధికి ఆమడదూరంలో ఉందన్నారు. అధికార తెదేపా, ప్రతిపక్ష వైకాపాలపై అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసం పూర్తితో ఉన్నారన్నారు. యలమంచిలి నియోజక వర్గం కొక్కిరాపల్లిలో ప్రారంభమైన జనసేన మోటార్ బైక్‌ర్యాలీ రాంబిల్లి, అచ్యుతాపురం, మునగపాక, మండలాల్లో కొనసాగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మోటారు సన్యాసినాయుడు, దూలం గోపి, కె. సూర్యప్రకాష్‌రావు, బి. శ్రీనువాసరావు, అనుసూరి కృష్ణ, పైల రామునాయుడు, అన్నం బాబ్జి, పెంటకోట విజయ్, కోరుకొండ ప్రసాద్, లవుడు లోవరాజు, కృపారావు, కట్టెంపూడి సతీష్, స్వామినాయుడు, చొప్పా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా నెక్ట్స సలహా మండలి సభ్యునిగా డాక్టర్ కూటికుప్పల సూర్యారావు



విశాఖపట్నం : భారత దేశాన్ని సమర్ధవంతంగా నడపడంలో యువత ముందుండాలని భారత మాజీ రాష్ట్ర పతి ప్రణబ్ ముఖర్జీ పిలుపునిచ్చారు. ఇండియా నెక్ట్స లాంటి సంస్థలు జెనీవా సదస్సు.. ఐక్య రాజ్యసమితి స్ఫూర్తితో ప్రజా సేవలో స్వచ్ఛంద సంస్థలు అంకిత భావంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. న్యూ ఢిల్లీలో పీవీ నరింహారావు జీవన సాఫల్య పురస్కారాన్ని మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కు ప్రధానం చేసిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఉన్నత విలువలున్న మన్మోహన్ సింగ్ లాంటి వ్యక్తులకు పురస్కారం అందించడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. పురస్కార గ్రహీత డాక్టర్ మన్మోహన్ సింగ్ మాట్లాడుతూ ప్రధానిగా పీవీ నరసింహరావు తో కలిసి దేశ ఆర్థిక సంస్కరణలు తెచ్చే అవకాశం తనకు రావడం అదృష్టంగా పేర్కొన్నారు. ఇరవై సంవత్సరాలుగా ఆ సంస్కరణలు అమలు కావడం విశేషమని ఆ నాటి రోజులను మన్మోహన్ సింగ్ గుర్తు చేసుకున్నారు. దేశంలో వివిధ రంగాల్లో నిష్ణాతులకు ఇండియా నెక్ట్స సలహా మండలి సభ్యులుగా ఎంపిక చేసింది. ఆ క్రమంలో సలహా మండలి సభ్యునిగా ఎంపికైన డాక్టర్ కూటికుప్పలను ప్రణబ్ ముఖర్జీ జాపికతో సత్కరించారు.

సీబీఐ పూర్వ డైరెక్టర్ జనరల్ డీ ఆర్ కార్తికేయన్...పూర్వ ప్రధాని మంత్రి ముఖ్య సలహా దారులు నరేంద్ర.. లోక్ సభ పూర్వ సెక్రటరీ జనరల్ లోక్ సభ డాక్టర్ సుభాష్ కశ్యప్ ..లోక్ సత్తా వ్యవస్థాపకులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

డాక్టర్ కూటికుప్పల సూర్యారావు మాట్లాడుతూ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ...ప్రముఖ పాత్రికేయులు ఎడిటర్ గిల్డ్ ఇండియా అధ్యక్షులు సమక్షంలో భారత రత్న ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా సత్కారం పొందడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ స్ఫూర్తితో ప్రజా సేవలో పేద.. మధ్యతరగతి ప్రజల జీవితాల్లో వెలుగు తేవడానికి కృషి చేస్తానని డాక్టర్ కూటికుప్పల పునరుద్ఘటించారు.

### ఫారం-7ను ఉపయోగించి

## టీడీపీ ఓట్ల తొలగిస్తున్నారు

### మంత్రి అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం: ఫారం-7ను ఉపయోగించి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఓట్లను వైసిపి నాయకులు తొలగించే ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన క్యాంపు కార్యాలయంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ నర్సీపట్నంలో తెలుగుదేశం పార్టీని ఎదుర్కొనే దమ్ము లేక ఫారం-7ను నింపి టీడీపీ ఓట్లను డిలీట్ చేయాలని వైసిపి వారు ప్రయత్నిసున్నారన్నారు. దీనికి కార్యకర్తలందరూ అప్రమత్తంగా ఉండి తహశీల్దార్, వీఆర్వోలను సంప్రదించి ఎవరైనా ఓట్లు డిలీట్ చేయడానికి ప్రయత్నిస్తే వారిని గుర్తించి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ఇటువంటి చెత్త రాజకీయాలను ప్రోత్సహిస్తున్నవారిపై ఫిర్యాదు చేయాలన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో నాలుగున్నర సంవత్సరాల్లో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశామన్నారు. ప్రజలందరూ చంద్రబాబు పరిపాలన పై అభివృద్ధిపై సంతృప్తిగా ఉన్నారన్నారు. ఏ గ్రామంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు చంద్రబాబును ఆదరిస్తున్నారన్నారు. పెన్షన్లు, పసుపు కుంకుమ కార్యక్రమాలు చేసి మహిళలు ఆదరణ కూడా ఉందన్నారు. ప్రతిపక్ష అయిన జగన్ పార్టీ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. కుర్చీ మీద ఉన్న వ్యామోహంతో ఏదో విధంగా గెలవాలనే ఉద్దేశ్యంతో దొడ్డిదారిన ముఖ్యమంత్రి అవ్వాలని ప్రయత్నిస్తున్నారన్నారు. రాజ్యాంగ పరంగా ఉన్న ఓటు హక్కును కూడా దొంగిలించాలని జగన్ ప్రయత్నం చేస్తున్నారన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో రెండు రోజుల్లో టీడీపీ ముఖ్య కార్యకర్తలను తొలగించాలని కుట్ర పన్నుతున్నారన్నారు. ఎప్పటికప్పుడు టీడీపీ నాయకులు ఇటువంటివి ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్, రాజేష్, టీడీపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



విశాఖ శ్రీ శారదాపీఠ ట్రస్టీ రొబ్బి శ్రీనివాస్ నిర్వహిస్తున్న వానప్రస్థ వృద్ధాశ్రమం నందు కేన్సర్‌తో బాధపడుతున్న గీతా రమణి అనే వృద్ధురాలి చివరి కోరికగా శ్రీచరణులను దర్శించాలని కోరగా వృద్ధాశ్రమానికి వెళ్లి ఆమెను అనుగ్రహించి, అక్కడ ఉన్న వృద్ధులకు ప్రసాదం అందచేశారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాలు




ములగాడ: జాతీయ సైన్సు దినోత్సవం లో భాగంగా జీవీఎంసీ శ్రీహరిపురం ప్రభుత్వ పాఠశాలలో గురువారం ప్రథమ సేవ సంస్థ ఆర్థిక సహాయంతో జాతీయ సైన్స్ దినోత్సవాలు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ప్రథమ సంస్థ నగర సమన్వయకర్త పి.లలిత పాల్గొన్నారు ముందుగా విద్యార్థినీ విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రదర్శనకు విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు తిలకిచారు ఈ సందర్భంగా లలిత మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ రంగంలో మరింత అభివృద్ధి చెందాలని వీరికి తల్లిదండ్రుల ప్రోత్సాహం తోడు అయితే మరింత పరిజ్ఞానం పెంచే దిశగా విద్యార్థులు కృషి చేయాలని అదేవిధంగా రాబోవు కాలంలో ఈ పరిజ్ఞానాన్ని మరింత ముందుకు సాగే ప్రయత్నాలు విద్యార్థుల్లో కలగాలని ఆమె సూచించారు ఇందులో భాగంగా హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ మరియు NIIT సంస్థ ఆర్థిక సహాయంతో విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు గతంలో 8వ 9వ తరగతుల విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ లో భాగంగా ఐదు ఐదు కంప్యూటర్లను ఉచితంగా ఇచ్చి2017-2018 గాను సుమారు 60 మంది శిక్షణ ఇవ్వడం జరిగిందని ఈ సంవత్సరం గాను మరొక ఐదు కంప్యూటర్లను 7వ 8వ తరగతులకు ఇవ్వడం జరిగిందని గతంలో కంప్యూటర్ లో శిక్షణ పొందిన విద్యార్థులకు హెచ్ పి సి ఎల్ ముంబై సంస్థ డి జి ఎం రంగనాథ్ మరియు చీ××ు ప్రతినిధులు వికాస్ చేతుల మీదగా విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు అధికారులు మాట్లాడుతూ విద్యార్థులు కంప్యూటర్ లో మంచి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ అధికారులు వెంకటేశ్వర్లు పూర్ణచంద్రరావు ఉపాధ్యాయులు ప్రకాష్ 46 వార్డు ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మి ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా ఫేర్ వెల్ ఫంక్షన్



అచ్యుతాపురం :స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో గురవారం ఫేర్ వెల్ ఫంక్షన్ ఘనంగా నిర్వ హించారు .ఈ కార్యక్రమానికి విచ్చేసిన స్థానిక ఎస్ ఐ మాట్లాడుతూ తల్లి దండ్రుల ఆశయ సాధనకు విద్యార్థులు కృషి చేయాలన్నారు .విద్యార్థులు క్రమశిక్షణ ,పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు . అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టు కున్నాయి .ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్ ,ప్రిన్సిపల్ కె శ్రీనివాసరావు ,శ్రీ విజయ నరసింహ ఫిల్మ్ ప్రొడ్యూసర్ ధర్మిరెడ్డి ప్రసాద్,హెరిటేజ్ మేనేజర్ కూండ్రపు శేషు , అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .





## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా
## గాదె శ్రీనివాసుల నాయుడు నామినేషన్



విశాఖపట్నంః ఆంధ్రప్రదేశ్ శాసనమండలి శ్రీకాకుళం - విజయనగరం - విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజకవర్గ అభ్య ర్థిగా గాదె శ్రీనివాసుల నాయుడు నామినేషన్ వేశారు. గురువారం ఉదయం జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ కె. భాస్కర్‌కు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందజేశారు. ఉపా ధ్యాయ నియోజకవర్గ శాసన మండలి ఎన్నికలకు సంబంధించి ఈ నెల 26వ తేదీ నుండి నోటిఫికేషన్ రాగా నాలుగవ రోజు గురువారం (ఫిబ్రవరి 28) మొదటి నామినేషన్‌ను గాదె శ్రీనివాసుల నాయుడు విశాఖ కలెక్టర్ కె. భాస్కర్‌కు అందజేయడం జరిగింది.



*గ్రేటర్ విశాఖ 38వ వార్డు మంచుకొండగార్డెన్స్ సత్యనగర్ లో జనసేన విశాఖ ఉత్తర నియొజకవర్గ నాయకురాలు పసుపులేటి ఉషాకిరణ్ అధ్వర్యంలో జనబాట కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉషాకిరణ్ మాట్లడుతూ ఆంద్ర ప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చే దిశగా ఒక ఆదర్శవంతమైన పరిపాలన అందించే దిశగా పవన్ కల్యాణ్ ఆలోచన చేస్తున్నరని, తేజ, గోపికల్యాణ్ విఠల్, మాణిక్యం, రంగరావు, పి.శ్రీనివాస, కనక రత్నం, సంధ్య, కాజ సత్యానారయ, సి. హెచ్.కిరణ్ వీరమహిళలు జనసైనికులు పాల్గొన్నారు.*

# ప్రజలు ఎదుర్కొనే సమస్యలే పరిశోధనాంశాలు కావాలి

## గీతం సైన్స్ ఎక్స్‌పో ప్రారంభోత్సవంలో శ్రీభరత్

సాగర్‌నగర్ : ప్రజలు ఎదుర్కొనే సమస్యలు ప్రధానంగా కాలుష్యం, నీటివనరుల లభ్యత, శక్తి అవసరాలు, కేన్సర్ వంటివి పరిశోధనాంశాలు కావాలని అప్పుడే శాస్త్ర విజ్ఞాన ప్రగతికి అర్థం అని గీతం అద్యక్షుడు ఎమ్.శ్రీభరత్ పేర్కొన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని గురువారం ఆయన ప్రారంభించిన అనంతరం విద్యార్థులను, పరిశోధకులను ఉద్దేశించి ప్రసంగించారు. శాస్త్ర విజ్ఞానం అభివృద్ధికి తోడ్పడుతూనే పర్యావరణాన్ని సమతుల్యంగా ఉంచుతూ భావి తరాలకు అందించేదిగా ఉండాలని ఆయన సూచించారు. ప్రతి సామాజిక అవసరానికి సైన్స్‌లో పరిష్కార మార్గాం ఉంటుందని, విద్యార్థి దశ నుంచే శోధనాత్మక దృష్టిని అలవరచుకోవాలని పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నూతన ఆవిష్కరణలను ఎల్లప్పుడూ ప్రోత్సాహిస్తుందని అందుకు నిదర్శనం బయోటెక్నాలజీ, నానోటెక్నాలజీ, మెకానికల్, సివిల్ తదితర అంశాలలో జరుగుతున్న పరిశోధనా ప్రాజెక్టులు నిదర్శనమన్నారు. గీతం ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ సైన్స్, ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, ఫార్మశీ, విభాగాల మద్య సంయుక్త పరిశోధనలు నూతన ఆవిష్కరణలకు దారితీస్తాయన్నారు. విశాఖలో ఏర్పాటయిన మెడ్‌టెక్ జోన్ వంటివి విజ్ఞాన శాస్త్రంలో కొత్త ఆవిష్కరణలకు నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. గౌరవ అతిధిగా హాజరయిన జపాన్ కియో విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ మమోరు సైన్నా మాట్లాడతూ పదార్ధవిజ్ఞానంలో జరుగుతున్న పరిశోధనలు రక్షణ రంగంతోపాటు విద్యుత్తు, కమ్యూనికేషన్, ఫార్మశీ రంగాలకు ప్రయోజనకారిగా ఉపయోగించుకోవడానికి లిథియన్ ఆయాన్ బ్యాటరీలు ఏవిధంగా ఉపకరిస్తాయో వివరించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్ చంద్ర బాబు అద్యక్షత జరిగిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, ప్రొఫెసర్ గౌతమ్‌రావు, ప్రొఫెసర్ అనితారావు, ప్రొఫెసర్ ఎస్.గణపతి తదితరులు పాల్గొన్నారు.





**సైన్స్ ఎక్స్‌పోకు విశేష స్పందన:**

జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన గీతం విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన (సైన్స్ ఎక్స్‌పో) కు నగరంలోని పాఠశాలలు, కళాశాలల విద్యార్ధులు పెద్దఎత్తున హజరయ్యారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లోని సి.వి.రామన్ విగ్రహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచిన అనంతరం కియో విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ మమోరు సైన్నా ప్రదర్శనను ప్రారంభించారు. ఎమ్మెస్సీ డేటా సైన్స్ విద్యార్థి జి.గౌతమ్ రూపోందించిన సౌరశక్తితో నడిచే వహనంలో కాసేపు విహరించిన మమోరు సైన్నా ప్రదర్శినలోని దాదాపు వందకు పైనా విజ్ఞాన శాస్త్ర నమూనాలను తిలకించారు. ఆకర్షణీయనగరాలపై ఆర్కిటెక్చర్, పర్యావరణ శాస్త్ర విభాగాల విద్యార్ధులు రూపోందిన నమూనాను పరిశీలించి అభినందించారు. సూక్ష్మ పోషకాలతో ఫుడ్ సైన్స్ విద్యార్ధులు తయారు చేసి బిస్కట్లను రుచిసూచి మెచ్చుకున్నారు. కాగా మూడు రోజల పాటు ఈ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శినను నగరంలోని పాఠశాలల విద్యార్ధుల కోసం ఉంచుతున్నట్లు వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజగోపాల్ తెలిపారు.

చదవండి..
చదివించండి..
విజయభాను

# చంద్రబాబును కలిసిన మాజీ మంత్రి కొణతాల



అమరావతి: తెదేపా అధినేత, సీఎం చంద్రబాబును మాజీ మంత్రి, ఉత్తరాంధ్ర చర్చా వేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణ కలిశారు. ఉండవల్లిలోని సీఎం నివాసంలో చంద్రబాబుతో ఆయన భేటీ అయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉత్తరాంధ్రకు జరుగుతున్న అన్యాయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్లానని చెప్పారు. అన్ని రంగాల్లో ఉత్తరాంధ్ర బాగా వెనకబడిందన్నారు. తూర్పుగోదావరి జిల్లాలోని పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా విశాఖకు నీరు అందిస్తున్న సీఎంకు ధన్యవాదాలు తెలిపినట్లు కొణతాల వివరించారు. ఉత్తరాంధ్రని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని సీఎం హామీ ఇచ్చారన్నారు. విశాఖ రైల్వే జోన్ ప్రకటనపై ఆయన స్పందిస్తూ నవ్వాలో ఏడవాలో తెలియడం లేదని వ్యాఖ్యానించారు. రేపు విశాఖ పర్యటనకు వస్తున్న ప్రధాని మోదీ ఒక శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని.. రాష్ట్ర ప్రజలకు ఆయన క్షమాపణలు చెప్పాలని కొణతాల రామకృష్ణ డిమాండ్ చేశారు. అంతకుముందు విజయవాడలోని సీపీఎం కార్యాలయంలో ఆ పార్టీ నేతలను కొణతాల కలిశారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన ఉత్తరాంధ్ర అభివృద్ధికి అన్ని పార్టీలు మద్దతు పలకాలని కోరారు. ఉత్తరాంధ్ర అజెండా-2019 ఎన్నికలు అంశంపై నేతలకు ఆయన వినతి పత్రం అందజేశారు. త్వరలో శాసన సభ, పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అన్ని పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఉత్తరాంధ్రపై వైఖరిని తెలియజేయాలని కొణతాల కోరారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com